నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY








బుధవారం 15-05-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 39 రూ॥ 6.00





# మునిగేదెవరు? తేలేదెవరు!?

## ఓటరు చైతన్యం ముందు పార్టీల మైండ్ బ్లాక్ అయ్యిందా!


Pac solutions MUMBAI


- ఊహలు...గుసగుసలు!
- కాంగ్రెస్ కదం తొక్కిందా?
- గులాబీ వనం విరగబూసిందా?
- కమలం వికసించిందా?
- ఎవరి అంచనాలు వారివి!
- ఎవరి లెక్కలు తేలిపోయేవి!
- పైకి వినిపిస్తున్నదొకటి!
- జరిగింది మరొకటి!
- ఓటరు సైలెంట్
- కలవరపెడుతున్న క్రాస్ ఓటింగ్.
- పల్లె జనం తీరులోనే మెలిక.
- పట్నం గుట్టు పైకి కనపడక.
- ఎవరికీ అందని జనం నాడి.
- జాతీయ రాజకీయాలలో పెరుగుతున్న వేడి.
- భావోద్వేగాలు జాతీయమా! ప్రాంతీయమా!!
- కాంగ్రెస్ కలలు నెరవేరేనా!
- కలమం ఆశలు ఫలించేనా!
- కేసిఆర్ బస్సు యాత్ర బుసలు కొట్టిందా!
- ఓటరు చైతన్యం ముందు పార్టీల మైండ్ బ్లాక్ అయ్యిందా!
- ఆరు గ్యారెంటీలు ఎవరికి ఉరితాళ్లు!-కాంగ్రెస్‌కు ఎంత మేలు!
- రేవంత్ రెఫరెండం రేటింగ్‌లో వుందా!
- కారు షెడ్డులోనే వుందా! బైటకు వచ్చిందా!
- కమలానికి మిగిలేది కలవరమేనా!




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**హైదరాబాద్,నేటిధాత్రి:**

తెలంగాణలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎవరు మునుగుతారు? ఎవరు తేలుతారన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. సహజంగా ప్రజల మూడ్ ఎప్పుడైనా తెలుస్తుంది. కాని ఈసారి అలాంటి పరిస్థితి ఎక్కడా కనిపించలేదు. ఇది ప్రభుత్వానికి అనుకూలంగా వుందా? లేక బిఆర్‌ఎస్‌కు మేలు చేస్తుందా? ఇప్పటి వరకు మద్దతు దొరకని బిజేపికి కాలం కలిసొస్తుందా? అన్నది అంతు చిక్కడం లేదు. కాని ఎవరి ఊహల లెక్కలు వారికున్నాయి. ఎవరి అంచనాలు వారికున్నాయి. ఎవరు చెబుతున్న లెక్కలు వారికి కొంత నిజమనే అనిపిస్తున్నాయి. రాజకీయాలన్న తర్వాత లాజిక్‌లే ఎక్కువ. అందుకే అందరూ వాటినే నమ్ముతారు. నిజాలు అసలు నమ్మరు. నిజాలను జీర్ణించుకోలేరు. ప్రజల తీర్పు నిక్షిప్తమై వుంది. కాని జూన్ 4 వరకు ఈ ఉత్కంఠ కొనసాగుతూనే వుంటుంది. నిత్యం చర్చ జరుగుతూనే వుంటుంది. తినబోతూ రుచెందుకు అన్న సామెత ఇక్కడ పనికి రాదు. ఎందుకంటే వండడానికి, తినడానికి చాలా సమయం వుంది. సహజంగా ఎన్నికలు పూర్తయిన వారం రోజుల తర్వాత ఫలితాలంటేనే


10 లో

# నేటిధాత్రి
TELUGU DAILY
వసంతాల అక్షరోద్యమం

బుధవారం 15-05-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 39 రూ॥ 6.00









## వారణాసిలో మోడీ నామినేషన్

- వరుసగా మూడోసారి ఇక్కడినుంచే పోటీ
- కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా, సిఎం యోగి
- ఎన్డిఎ నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరు

5 లో

## ఇండియా, ఎన్డీఎ కూటమిలకు షాక్

### ప్రాంతీయ పార్టీలదే ఇక హవా

- బీఆర్ఎస్, వైకాపాలు కీలక భూమిక పోషిస్తాయి
- కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు తిరస్కరించారు
- బీఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి పనిచేశారు
- కేసీఆర్ బస్సుయాత్రతో అనుకూలంగా పరిస్థితులు
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల,నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయన్నారు. ఇకపోతే ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్‌గా నడిపింది. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ,

5 లో

## ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం

- 400 సీట్లు లక్ష్యం కోసం పోరాడుతున్నాం
- బెంగాల్ ప్రచారంలో అమిత్ షా వెల్లడి



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ఇప్పటికే 270 సీట్లు గెలిచినట్టు తాను చెప్పగలనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. నాలుగు దశల్లో అవసరమైన సీట్లు గెలిబోతున్నామని అన్నారు. 400కు పైగా సీట్లలో గెలుపు సాధించడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో తాము పోరాడుతున్నామని పశ్చిమబెంగాల్లోని బాంగావ్‌లో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ చెప్పారు. ఇంతవరకూ నాలుగు విడతల పోలింగ్ పూర్తయింది. 380 సీట్లకు ఎన్నికలు జరిగాయి. బెంగాల్‌లో కూడా 18 సీట్లకు ఎన్నికలు పూర్తయ్యాయి. 380 సీట్లలో ప్రధాని మోదీ 270 సీట్లు గెలుచుకోవడం ద్వారా సంపూర్ణ మెజారిటీని సాధించారని నేను కచ్చితంగా చెప్పగలను. 400కు పైగా సీట్లు గెలుచుకోవడమే మా లక్ష్యం అని అమిత్‌షా అన్నారు. సీఏఏపై మమతా బెనర్జీ అపోహలు వ్యాప్తి చేస్తున్నారని, ఈ చట్టం కింద మతువా తెగల వారు పౌరసత్వం పొందుతారని ఆయన హామీ ఇచ్చారు. సీఏఏ కేంద్ర ప్రభుత్వ చట్టమైనందున దానిని అమలు కాకుండా మమతా బెనర్జీ ఎంతమాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు. శరణార్థులైన సోదరులకు దేశ పౌరసత్వం లభించకుండా ఈ ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదన్నారు. ఇది మోదీ ఇచ్చిన వాగ్దానమని గుర్తుచేశారు. పౌరసత్వం అనేది కేంద్ర ప్రభుత్వానికి ఉన్న విశిష్ట అధికారమే కానీ, రాష్ట్ర ప్రభుత్వాలది కాదనే విషయం మమతా బెనర్జీ గుర్తుంచుకోవాలన్నారు.

## విలీనం ఖాయం



- గ్యారేజీ నుంచి కారు రావడం కష్టం
- ఎన్‌డిఎకు 400 సీట్లు పక్కా : లక్ష్మణ్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని రాజ్యసభ సభ్యులు కే. లక్ష్మణ్ అన్నారు. కారు పని అయిపోయిందని విమర్శించారు. జాకీ పెట్టిన లేపినా కారు లేచే ప్రసక్తే లేదని చెప్పారు. భవిష్యత్ అంత బీజేపీ దేనని ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీల కంటే ఎక్కువ సీట్లు బీజేపీకే వస్తాయని తెలిపారు. నాలుగు విడతల్లోనే బీజేపీ మెజారిటీ సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతి పక్ష హోదా కూడా దక్కుతుందో లేదో చూడాలని కే. లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మిండం లేదని రాష్టాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారని ఆరోపించారు. కేవలం ఓట్ల కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని లక్ష్మణ్ తెలిపారు. ఇకపోతే బీజేపీకి 370, ఎన్డీఏ కూటమికి 400 సీట్లు రాబోతున్నాయన్నార. కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలను, దేవళ్లపై పెట్టిన ఒట్టును ప్రజలు నమ్మలేదన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉంటే, హామీలు ఎలా అమలుచేస్తారని విమర్శించారు. హామీల అమలుకు ప్రతి ఏటా రూ. 2 లక్షల కోట్లు కావాలని వివరించారు. సీఎం రేవంత్ సైతం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి తీసుకెళ్తోందని ఘాటుగా స్పందించారు. ధరణి సమస్యల పరిష్కారానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. గ్యారేజ్ నుంచి కారు బయటకు వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కడమే గగనమని తెలిపారు. కాంగ్రెస్‌లో, బీఆర్ఎస్ విలీనం ఖాయమన్నారు. రెండు పార్టీలు బీజేపీ గెలుపును ఆపేందుకు యత్నించాయని ఆరోపించారు. కానీ తెలంగాణ ప్రజలు మోదీనామస్మరణ చేశారన్నారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం రేవంత్ సర్కారుకు ఆగస్ట్ సంక్షోభం తప్పదని హెచ్చరించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చుతుందన్న సీఎం రేవంత్ మాటలను ప్రజలు నమ్మలేదని చెప్పారు. హామీలు అమలుచేయకపోతే ప్రజలు కాదు, కాంగ్రెస్ నేతలే తిరగబడుతారని తెలిపారు.

## ధాన్యం సేకరణలో మిల్లర్ల దోపిడీ



**ఖమ్మం,నేటిధాత్రి:**
యాసంగి ధాన్యంలో మిల్లర్ల దోపిడీని నియంత్రించాలని తెలంగాణ రైతుసంఘం డిమాండ్ చేసింది. రైకొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించాలని కోరుతున్నారు. మంత్రి, ఎమ్మెల్యేలు కనీసం రెండురోజులు మిల్లుల వద్ద కూర్చోని ధాన్యం దిగుమతి వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని, మిల్లర్ల దోపిడీని నియంత్రించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. క్వింటా ఒక్కంటికి పదికిలోల ధాన్యం అక్రమ కటింగ్ చేస్తున్న మిల్లర్లను నియంత్రించాలని, ధాన్యం దిగుమతి చేసుకుంటున్న మిల్లుల వద్ద జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. యాసంగి సీజన్ వరిధాన్యం కొనుగోలు సందర్భంగా ఒక్క కేజీ కూడా మిల్లర్లు కటింగ్ లేకుండా రైతుల నుంచి ధాన్యం దిగుమతి చేసుకుంటారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు బాధ్యత తీసుకుంటామని చేసిన ప్రకటనలు ఆచరణలో మచ్చుకు కూడా కన్పించటం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తేమశాతం పరిశీలించి అధికారులు ధ్రువీకరణ చేసిన తర్వాత రైతుకు ఎగుమతి, దిగుమతితో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ప్రకటించినప్పటికీ మిల్లర్లు మాత్రం క్వింటా ఒక్కంటికి పదికిలోల కటింగ్ అంగీకరించిన రైతుల ధాన్యాన్ని మాత్రమే దిగుమతి చేసుకొనేందుకు ముందుకొస్తున్నారని ఆక్షేపించారు.



## 12 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుస్తున్నాం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**జయశంకర్ భూపాలపల్లి,నేటిధాత్రి:**
జిల్లాలోని కాటారం మండలం దన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడంతో తన జన్మధన్యమైం దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 12 నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీచేసిన బస్సుయాత్ర, పాదయాత్రతో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోందన్నారు. రాహుల్ పోరాటాల
ఫలితాలు.. కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ప్రజలు ఓట్ల ద్వారా చూపిస్తున్నారని తెలిపారు. కొన్ని పార్టీలు అన్ని బావజాలలను పక్కనపెట్టి ప్రజల్లో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడానికి చూశాయని మండిపడ్డారు. ప్రజలు మాత్రం ఇండియా కూటమి వైపే మొగ్గు చూపారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## లక్ష్మణ్‌కి పొలిటికల్ చిప్ ఖరాబ్ అయింది



- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- బీజేపీ అక్ష్మణ్ అతిగా ఊహించుకుంటున్నారు
- బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే తమతో టచ్‌లో ఉన్నారు
- మీడియా సమావేశంలో జగ్గారెడ్డి వ్యాఖ్య

**హైదరాబాద్,నేటిధాత్రి:**
: లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని.. ఎక్కడా అధికార దుర్వినియోగం జరగలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఓటర్లు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చి తమ ఓటును వినియోగించుకున్నారని అన్నారు. ఎన్ఇనకలు ప్రశాంత నిర్వహణకు తాము కూడా సహకరించామని అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో తాము అధికారంలో ఉన్నాం కదా అని ఎవరికి ఇబ్బంది కలిగేంచేలా ప్రవర్తించలేదని చెప్పారు. పోలీసులు వ్యవస్థని దుర్వినియోగం చేయలేదన్నారు. స్వేచ్ఛగా ప్రశాంతంగా ఎన్నికలు జరిపించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం సక్సెస్ అయిందని తెలిపారు. బీజేపీ అవాస్తవాలు మాట్లాడుతోందన్నారు. తమ ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వివరించారు. దేవుళ్లను అడ్డుపెట్టుకుని బీజేపీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. 65 సీట్లు ఉన్న కాంగ్రెస్ ఎందుకు పడిపోతుందని బిజెపి నేత లక్ష్మణ్‌ను ఆయన ప్రశ్నించారు. లక్ష్మణ్ ప్రెస్ మీట్ ద్వారా కాంగ్రెస్ పార్టీపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పండితుడు లెక్క జాతకాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఆగస్టులో కాంగ్రెస్ గవర్నమెంట్ సంక్షోభంలో పడుతుందని లక్ష్మణ్ ఎలా అన్నారని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తారు అనటంలో అర్థం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు తమ పథకాలతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ నాయకులు గందరగోళం అవుతూ ప్రజలను కూడా గందరగోళంలో పడేస్తున్నారని అన్నారు. హామీలు ఇచ్చి ఎగనామంపెట్టడంలో బీజేపీ నాయకులు దిట్టలని విమర్శలు గుప్పించారు. ప్రతివిషయంలో బీజేపీ నేతలు దేవుడిని అడ్డం పెట్లుకుని ప్రగల్భాలు పలుకుతారని విమర్శించారు. మోసం అంటే ఎలా ఉంటుందో కూడా కాంగ్రెస్‌కి తెలియదన్నారు. చెప్పిన పని ఇచ్చిన మాట చేయడం మాత్రమే కాంగ్రెస్ పార్టీకి తెలుసునని అన్నారు. ఎమ్మెల్యేలు మనసు మార్చుకుని రావటం వేరని.. విలీనం వేరని.. ఈ విషయంలో లక్ష్మణ్ రాంగ్ స్టేట్ మెంట్ ఇచ్చారని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి నుంచి ఒక 20 మంది.. బీజేపీ నుంచి ఒక 5 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని.. ఆ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలా వస్తే తమకు 90 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని చెప్పారు. లక్ష్మణ్‌కి పొలిటికల్ చిప్ కారాబ్ అయినట్టు ఉందని ఎద్దేవా చేశారు. కొత్త చిప్ వేసుకొని రావలని... కావాలంటే దానికి అయ్యే ఖర్చు కాంగ్రెస్ పార్టీనే ఇస్తుందని జగ్గారెడ్డి సెటైర్లు గుప్పించారు.

## మొక్కజోన్న ధరల్లో పతనం



మొక్కజోన్న ధరల్లో పతనం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
మొక్కజొన్న ధరల పతనంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. నాలుగు రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పులను అవకాశంగా మలుచుకున్న దళారులు ధరలను తగ్గిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రబీ సీజన్‌లో పండిన మొక్కజొన్న క్వింటా ధర రూ. 2250 లకు మొదట్లో కొనుగోలు చేశారు. ఆ తరువాత క్రమేణా ధరలను అమాంతం తగ్గించారు. గాలి దూమారం వస్తుండటంతో రైతులు మొక్కజొన్నను కల్లాలో పోగు చేయడం వాటి పై టార్పలిన్ పట్టాలు కప్పుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. వ్యాపారులు రైతులలో నెలకొన్న ఆందోళనను ఆసరాగా చేసుకొని తగ్గించి కొనడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తూకంలో కూడ మోసాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 120 కేజీలకు 2 కేజీల 400 గ్రాములు అదనంగా తరుగు తీయడంతో తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. మొక్కజొన్న అధిక దిగుబడి సాదించినా ధరల తగ్గుదలతో పాటు తరుగు వలన నష్టం జరుగుతుందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
15-05-2024 బుధవారం

## కల్వర్టును ఢీకొని లారీ డ్రైవర్ మృతి

**సిద్దిపేట, నేటిధాత్రి:** జనగామ-సిద్దిపేట జాతీయ రహదారిలోని తాడూరు క్రాసింగ్ సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టును ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండంఆకునూరు గ్రామానికి చెందిన ఎండీ.యాకూబ్ పాషా(29) అనే యువకుడు లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తన వ్యక్తిగత పనుల నిమిత్తం బైక్ పై సిద్దిపేటకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో నిర్మాణంలో ఉన్న కల్వర్టు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. జాతీయ రహదారి పై నిర్మిస్తున్న కల్వర్టు వద్ద ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో యువకుడు కల్వర్టును ఢీకొని మృతి చెందాడు. కల్వర్టు వద్ద ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ చేర్యాల పట్టణంలోని జాతీయ రహదారి పై కుటుంబ సభ్యులు, లారీ డ్రైవర్లతో కలిసి సీపీఐ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..పాషా కుటుంబానికి రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని లేని పక్షంలో మరిన్ని ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మరో నాలుగు రోజులు వర్షాలే



**దేస్క్, నేటిధాత్రి:** ఈ నెల 18 వరకు తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు నిజామాబాద్‌లో వర్షాలు కురిసే వానలు పడుతాయని గంటకు 40-50 కిలోమీటర్ల గాలులు వీచే అవకాశాలున్నాయని చెప్పింది. అలాగే, సిద్దిపేట, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డికి వానలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. 17న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వానలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. 18న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో వానలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇవాళ ఉదయం ఖమ్మం, వనపర్తి, సూర్యాపేట, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.



## గాలివాన భీభత్సానికి ఇండ్లు ధ్వంసం

♦ఒక వ్యక్తి తలకు తీవ్ర గాయాలు.

**నర్సంపేట, నేటిధాత్రి:** గాలివాన బీభత్సానికి ఇండ్ల రేకులు కొట్టుకుపోయి ఇండ్లు ధ్వంసమైన సంఘటన నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి, బుచ్చినాయక్ తండ గ్రామాలలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్నది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం కూడిన వర్షం బీభత్సానికి చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన భూష బోయిన తిరుపతి అనే వ్యక్తి ఇంటి రేకులు ధ్వంసమై ఇంట్లో ఉన్న తిరుపతితో పాటు వారి కుటుంబ సభ్యులపై పడటంతో తిరుపతి తలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే అదే గ్రామపంచాయతీ శివారు బుచ్చినాయక్ తండాకు చెందిన అజ్మీర రవి అనే గిరిజన కుటుంబం ఇంటి పైకప్పు గాలివాన బీభత్సానికి కొట్టుకుపోయాయి. ఈ సందర్భంగా బాధితులు తిరుపతి రవి మాట్లాడుతూ అకాల వర్షాలు గాలివానతో వచ్చిన సంఘటన పట్ల వారు నివాసం ఉంటున్న ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

## క్రికెట్ ఆడుతుండగా పిడుగుపడి ఒకరు మృతి
## మరో ఇద్దరికి గాయాలు



**నల్లగొండ, నేటిధాత్రి:** నల్లగొండ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పిడుగుపడి ఓ యువకుడు మృతి చెందగా మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన త్రిపురారం మండలం నీలాయగూడెంలో మంగళవారం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతుండగా ఒక్కసారిగా వర్షం పడటంతో అందరూ చెట్టు కిందకు వెళ్లడంతో పిడుగుపడి మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ కూటమి నేతల ప్రేలాపనలు

**దేస్క్, నేటిధాత్రి:** దేశంలో పార్లమెంట్ ఎన్నికలు నాలుగు దశల్లో పూర్తి అయ్యాయి. మరో మూడు దశల్లో పూర్తి కావాల్సి ఉంది. జూన్4న ఎన్నికల ఫలితాలు వస్తాయి. తామే అధికారంలోకి వస్తున్నామని ఇండియా కూటమి నేతలు భావిస్తున్నారు. 4న ఫలితాల తరవాత 5న జైలునుంచి బయటకు వస్తానని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ చెబుతున్నారు. ఈ దశలో ఇప్పటికీ ఇండియా కూటమి నేతల్లో ఐక్యత కానరావడం లేదు. అలాగే దేశ ప్రయోజనాల విషయంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పాక్ వద్ద అణుబాంబు ఉందని కాంగ్రెస్ నేత మనిశంకర్ అయ్యర్, కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాలు చేసిన ప్రకటనలు దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. మన రక్షణ సంపత్తిని తక్కువ చేసి చూపేలా..పాక్‌ను వెనకేసుకుని వచ్చేలా ఉన్నాయి. ఓ రకంగా చెప్పాలంటే ఈ ఇద్దరూ దేశద్రోహానికి పాల్పడ్డారనే చెప్పాలి. ఇలాంటి వారితో ఇండియా కూటమిని నడుపుతున్న కాంగ్రెస్ దేశానికి ఎలాంటి భరోసా ఇస్తుందన్నది అనుమానమే. దేశ రక్షణ విషయంలో చిల్లర మాటలు మాట్లాడుతూ ప్రజల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న వారికి గట్టి బుద్ది చెప్పాల్సి ఉంది. ఓ వైపు పాక్‌లో అంతర్గత సంక్షోభం నెలకొంది. ఆక్రమిత కాశ్మీర్‌లో ఆందోళనలు ఉధృతం అయ్యాయి. వారంతా పాక్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. తమను భారత్‌లో విలీనం చేయాలని కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితులు గమనించకుండా పాక్ గాజులు వేసుకోలేదని వ్యాఖ్యలు చేయడం మన బలగాలను తక్కువ చేయడం తప్ప మరోటి కాదు. నిజానికి కాశ్మీర్ నేతలు ఎప్పుడూ పాక్ పక్షమే. వారు తిన్నింటివాసాలు లెక్కపెట్టే రకం. ఫరూక్ అబ్దుల్లా కావచ్చు..మెహబూబా ముఫ్తీ కావచ్చు... వారికి పాక్‌పైనే ప్రేమ ఎక్కువ. పాక్‌పై ఈగ వాలకుండా శల్యసారథ్యం చేస్తుంటారు. ఈ క్రమంలో కాంగ్రెస్ తమ కూటమి నేతలకు హితబోధ చేయాలి. పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని హెచ్చరించాలి. దేశానికి రాజకీయంగా ప్రత్యమ్నాయశక్తిగా ఎలా అవతరించాలో..ప్రజలకు అండగా ఉండడానికి..వారిలో నమ్మిక కలిగించడానికి ఎలాంటి చర్యలకు ఉపక్రమించాలో చర్చించాలి. గతంలో చేసిన పాపాలను ప్రక్షాళన చేసుకుని, దేశానికి దిశదశను చూపే దార్శనికతను ప్రదర్శించాలి. అధికారంలో ఉన్న బిజెపి మైనార్టీలను అణచివేస్తున్నారనీ, గాంధీజీని హత్య చేసిన వాళ్లను కీర్తిస్తున్నారంటూ కేంద్ర సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శనాస్త్రాలు సంధించడం ద్వారా లాభం లేదు. అలా అయితే కాంగ్రెస్ హయాంలో హిందువులు ఊచకోతకు గురయ్యారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం, మైనారిటీలపై క్రూరంగా దాడులు చేయడం, రాజకీయ ప్రత్యర్థులను బెదిరించడమేనా అని మోడీ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేయడం ద్వారా గత పాపాలను కడిగేసుకోలేమని కాంగ్రెస్ గుర్తించి ఉంటే బాగుండేది. మోడీ చేస్తున్నది ప్రజా కంటక పాలన అయితే...దాని గురించి గట్టిగా చర్చించి ఓ రాజకీయ సందేశం ఇవ్వాల్సన అవసరం ఉంది. అదికూడా ప్రజలు నమ్మగలగాలి. దేశంలో ఎన్నికలు తుదిదశకు చేరుకుంటున్న వేళ కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగేలా చేసుకోవాలి. సమస్యలను ఆకళింపు చేసుకుని, వాటి పరిష్కారానికి మార్గాలను సూచించి గట్టిగా వివరించే సమర్థమైన నేతలు ఎవరూ కాంగ్రెస్‌లో లేరు, వారసత్వ బలహీనతలనుంచీ, వంధిమాగధత్వం నుంచీ, కోటరీల ద్వారా రాజకీయాలు చేసే స్వార్థపర నేతలనుంచీ, ఒకర్నొకరు వెన్ను పొట్లు పొడుచుకునే సంస్కృతి నుంచీ, పైరవీ కారులనుంచీ, దళారులనుంచీ కాంగ్రెస్ తనను తాను వదుల్చుకోలేకపోతున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే కాంగ్రెస్ సమకాలీనత్వాన్ని కోల్పోతున్నది. పూర్తిగా తనను ప్రక్షాళనం చేసు కొని, కాయకల్ప చికిత్స జరిపించుకుని జనంలోకి వెళ్లగలిగే నేతల్ని,కార్యకర్తల్ని తయారు చేసుకున్నప్పుడే కాంగ్రెస్ జీవించగలదు. దీనిని గుర్తించడంలోనూ కాంగ్రెస్ సిద్దంగా లేదు.ఎన్నికల్లో ఎక్కడకు వెళ్లినా నిరాహుల్, ప్రియాంకలనే నేతలుగా చూపుతున్నారు. వారే భావి ప్రధానులుగా చిత్రీకరిస్తున్నారు. తెలంగాణ,ఎపిల్లో రాహుల్ ప్రధాని అంటూ ఎలుగెత్తి చాటుతున్నారు. ఇది వారసత్వ భావజాలానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. దేశంలో ప్రజలు నిత్యం భయం, అభద్రతల మధ్య నలిగిపోయేలా మోడీ పరిపాలన ఉందంటూ చేస్తున్న వ్యాఖ్యలతో పరిస్థితితులు చక్కబడవని గుర్తించాలి. ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ, మణిశంకర్ అయ్యర్ లాంటి పిల్లులను చంకన పెట్టుకుని ఊరేగితే ప్రజల్లో విశ్వాసం కల్పించలేరు. మతపరమైన విభజనను ఎదుర్కొన్న మన దేశం ఇప్పుడిప్పుడే గాయాల నుంచి కోలుకుం టోంది. ఇక్కడి మెజార్టీ ప్రజలను తక్కువ చేసి చూసే పరిస్థితులనుంచి కాంగ్రెస్ బయటపడడం లేదు. కేవలం ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఎలాంటి బాధ్యతలేని ప్రకటనలనైనా చేస్తుంది. నిజానికి మోడీపై వ్యతిరేకత మరో రూపంలో ఉంది. ధరలు, నిరుద్యోగం, పెట్రో, గ్యాస్ ధరల పెంపు, జిఎస్టీ వాయింపులు, ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం వంటివి ముఖ్యం. వీటిని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ తనవద్ద ఉన్న ప్రణాళికలను ప్రజలకు వివరించలేకపోతోంది. ఇంకా నగదు బదిలీలపైనే దృష్టి సారించింది. ఇది దివాళా పథకం తప్ప మరోటి కాదు. అలాగే ఫరూక్ లాంటి వారు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చుకోవాలి. ఈ క్రమంలో దేశానికి ఏంచేయబోతున్నారో చెప్పాలి. ఇప్పటికే కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బిజెపితో రెండు యుద్దాలు చేసి ఓడి పోయింది. పోటీ చేసిన ప్రతి రాష్ట్రంలోనూ, ప్రతి ఎన్నికలోనూ పార్టీ దెబ్బతింటూ వస్తోంది. ఈ విషయాలన్నీ గమనించి ముందుకు సాగాల్సి ఉంది. అప్పుడే ప్రజల్లో నమ్మకం వస్తుంది. అలాగే కాంగ్రెస్ నేతలతో పాటు, కూటమి నేతలు చేసే చిల్లర వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకుని ఖండించాలి. రాముడిపైనా కొందరు నేతలు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇలాంటివి కూడా క్షమించరానివని గుర్తించాలి. అప్పుడే ప్రజలు కూడా కాంగ్రెస్‌ను నమ్ముతారు

## అప్పు చెల్లించమన్నందుకు యువకుడిపై కత్తితో దాడి

**వెంగళరావునగర్, నేటిధాత్రి:** తీసుకున్న అప్పు తిరిగి చెల్లించమన్నందుకు ఓ వ్యక్తి కత్తితో దాడికి పాల్పడిన ఘటన ఎస్.ఆర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సనత్ నగర్‌లోని అశోక్ కాలనీకిక చెందిన మహ్మద్ అహ్మద్ ఖాన్ ప్రింటింగ్ ప్రెస్ నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి 11.30 గంటల సమయంలో తన మిత్రులైన ఖలీమ్, సయ్యద్, జాహిద్‌లతో కలిసి అమీర్‌పేట ప్రాంతానికి టీ తాగేందుకు వెళ్లారు. తిరిగి వస్తూ మార్గమధ్యలో బీకేగూడ వద్ద కూరగాయల సంతలో నిమ్మకాయల వ్యాపారం చేసే అమీన్‌ను కలిశారు. అహ్మద్ ఖాన్ మిత్రుడైన ఖలీమ్ వద్ద గతంలో అమీన్ రూ.5 వేలు తీసుకున్నాడు. తీసుకున్న అప్పు తిరిగి ఎప్పుడు ఇస్తావని ప్రశ్నించడంతో ఘర్షణ చోటు చేసుకుంది. అహ్మద్ ఖాన్, ఖలీమ్‌లు ద్విచక్ర వాహనం పై తిరిగి వెళ్లబోగా కోపంతో అమీన్ జేబులో నుంచి కత్తి తీసుకుని అహ్మద్ ఖాన్ పై దాడికి పాల్పడ్డాడు. అహ్మద్ ఖాన్‌కు కత్తిపోట్లకు గురయ్యాడు. బాధితుడిని దవాఖానకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న ఓ జర్నలిస్టు



**కూకట్పల్లి, నేటిధాత్రి:** బుధవారం రోజు ఉదయం 7:30 గంటల ప్రాంతంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 123 డివిజన్లో ఉన్న హైదర్ నగర్ ప్రాథమిక పాఠశాల పోలింగ్ బూత్ నంబర్ 453 లో జిహెచ్ఎంసి వారు ఇచ్చి న రిసీట్ ను తీసుకొని ఓటు వేయడానికి వెళ్ళితే లోపల ఉన్న ప్రీసిడింగ్ అధికారి వీ ఓటు ఇక్కడేనా అని ప్రశ్నించడంతో నేను దీర్ఘకాలం నుండి ఇక్కడే వేస్తున్నాను సార్ అని సమాధానం ఇచ్చాను. అయినప్పటికీ నీవ్వు ఇక్కడ ఓటు వేయకూడదు వెళ్లి ఓకే ఆధారం తీసుకొస్తే ఓటు వేయనిస్తా అని మనసుకు బాధను కలిగించిన ఆ అధికారి కి మరోసారి వెళ్లి అక్కడ ఉన్న ఏజెంట్లను మీరు గుర్తుపడతారా లేదా రెగ్యులర్ గా వేస్తాను కదా అని తెలియు జేయుడం జరిగింది. బూతులో ఉన్న ముగ్గురు ఏజెంట్ల నుండి ఒక మైనారిటీ మిత్రుడు నాకు సపోర్ట్ చేయగా అధికారి అంగీకరించలేదు. మిగతా ఇద్దరూ ఏజెంట్లు పక్క వానికి నీకెందుకులే వాడు ఓటు వేయకుంటే మనకు నష్టమా అని ఏజెం ట్లుగా కూర్చున్నాం మరో ఇద్దరు ఆ మిత్రునికి తెలియజేయడంతో రెగ్యులర్గా వేసే వారికి మనం కరెక్ట్ చెప్పడం నేరమా అని వారికి చెప్పినట్టు మనకు తెలియ జేశాడు. తక్కువ చదువు ఉన్న ఏజెం ట్లను నియమిస్తే ఒక జర్నలిస్ట్ యే కాదు ఎవరి పరిస్థితి కూడా ఇదే తీరుగా ఉం టుంది అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం కష్టతరమవుతుంది. కేవలం పార్టీ తరపు నుంచి కూర్చున్న ఆ ఏజెంట్లు పార్టీకి మే లు చేద్దామన్న ఇంకిత జ్ఞానం కూడా లే కుండా పోవడం బాధను కలిగించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్ తనకు ఫోన్ చేసి బాధపడొద్దని నేను వస్తు న్నా మీ ఇంటికి అని తెలియజేసి కొంత మంది స్థానిక యువ నాయకులతో కలిసి తనకు పోలింగ్ బూత్ కు కొంత దూరంలో పిలిపించుకొని ఓటు వేయాలని మనసు లోని బాధను తీసివేయాలని తెలియ జేయడంతో ఓటు హక్కును వినియోగిం చుకున్నా.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
15-05-2024 బుధవారం



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా కేంద్రంలోని ప్రముఖ దేవస్థానం భద్రకాళీ అమ్మవారిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కూతురు దొంతి అనన్య రెడ్డితో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



# ఆకాల వర్షంతో తడిసి ముద్దయిన ధాన్యం

- నీళ్ల నుండి వడ్లుతీసి ఆరబెడుతున్న రైతన్నలు
- తడిచిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలంలో జోగం పల్లి గ్రామం ఐకెపి సెంటర్ వద్ద అకాల వర్షం వల్ల రైతన్నలు బెంబేలు. అకాల వర్షంతో భారీగా పంట నష్టపోయామని అన్నదాతలు విలవిల పోతున్నారు వేలాది ఎకరాల్లో పంటలు నీటిపాలు కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు ఈదురుగాలులతో వాన రైతులకు కడగండ్లు మిగిల్చాయి. పంట చేనులో ఈదురు గాలులకు గింజలు రాలిపోయాయి. చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతు న్నారు. ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఆరబోస్తున్న ధాన్యం వర్షపు నీటితో తడిసి వడ్ల గింజలను నీటి నుంచి తీసి ఒడ్డున పోస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది పలుచోట్ల కవర్లను కప్పి అన్నదాతలు కాపాడుకునే ప్రయత్నం చేశారు కానీ రెక్కల కష్టం వర్షపాతంగా వడ్లు తడిచిపోయాయి

### అకాల వర్షాలు రైతులను నిలువునా ముంచేశాయి..

ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ము కుందామని ఆశతో ఎదురుచూసిన అన్నదాతను అకాల వర్షం అన్నదాతను ఈదురు గాలులతో కోలుకోలేని దెబ్బతీశాయి ఒక్కసారిగా విరుచుకుపడ్డ వర్షము చేతికి అందాల్సిన పంటను నేలపాలు చేశాయి ఎన్నో కష్టనష్టాలకు ఎదురొడ్డి పండించిన పంటను అకాల వర్షం తుడిచిపెట్టుకు పోయితుంటే చూస్తుండి పోయాడు అన్నదాతలు ఈ కార్యక్రమంలో రఘు చల్ల మహేందర్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి ,ఎల్లారెడ్డి ,తిరుపతిరెడ్డి జూపాక సదయ్య, బొంతల సాంబయ్య, పాణి, రాజిరెడ్డి ఐలయ్య, భాస్కర్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## 50 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తున్నా




**హనుమకొండ, నేటిధాత్రి :**
హనుమకొండ, హంటర్ రోడ్‌లోని వేద ఫంక్షన్ హాల్‌లో బిజెపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ మరియు వరంగల్ - నల్లగొండ -ఖమ్మం గ్రాడ్యుయేట్ల %మీాజ% ఉప ఎన్నిక బిజెపి అభ్యర్థి గుజ్జల ప్రేమెంధర్ రెడ్డి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో బిజెపి వరంగల్ పార్లమెంట్ ప్రభారి డా.వి.మురలీధర్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి మర్తినేనీ ధర్మారావు, మాజీ ఎమ్మెల్యే వన్నల శ్రీరాములు, ఎస్సి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్, రాష్ట్ర నాయకులు శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.
బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ మాట్లడుతూ..మోడీని బలపర్చడానికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.. అమెరికా,హైదరాబాద్, బెంగుళూరు నుండి కూడా వచ్చి నాకు ఓటేశారు. ప్రజలను ప్రలోభ పెట్టినా కూడా వాళ్ళు నావైపు ఉన్నారు. నన్ను చూస్తే కాంగ్రెస్ వాల్ల వెన్నులో వణుకు పుడుతుంది..పోలింగ్ జరుగుతున్న కూడా ఓట్ ఫర్ కాంగ్రెస్ అని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. బీజేపీ కి పూర్వ వైభవం రావాలని కసితో మా క్యాడర్ పని చేసారు. సైలెంట్ ఓటింగ్ నాకే మొగ్గు చూపుతుంది. ఉమ్మడి నల్గొండ - వరంగల్ - ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బిజెపి అభ్యర్థి గుజ్జల ప్రేమేంధర్ రెడ్డి మాట్లడుతూ
వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని భారీ మెజారితో గెలువబోతుంది. పోలింగ్ జరుగుతుంటే నిబంధనలు ఉల్లంఘించి నిన్న సీఎం రేవంత్ ప్రెస్ మీట్ పెట్టారు కాంగ్రెస్ కన్నా ఎక్కువ సీట్లు సాధిస్తాం. వాళ్ళ ఓటమిని సీఎం అంగీకరించారు. ఎమ్మెల్సీగా నాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు మీ సేవ చేసుకునే అవకాశం నాకు ఇవ్వండి. పార్టీలు మార్చే వ్యక్తిని కాదు..

## ఆకలితో అలమటిస్తున్న కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు

- విద్యార్థుల సమస్యను పట్టించుకోని అధికారులు
- వెంటనే మెస్‌ను ఓపెన్ చేసి విద్యార్థులకు భోజన వసతి కల్పించాలని వీసీ ఛాంబర్ ను ముట్టడించిన పిడిఎస్యు విద్యార్థులు.
- రాజీనామా చేసిన హాస్టల్స్ డైరెక్టర్ ఆచార్య శ్రీనివాసరావు



**కేయూ క్యాంపస్, నేటిధాత్రి :**
కాకతీయ యూనివర్సిటీకి ప్రకటించిన సెలవులు ముగిసి హాస్టల్ కి వచ్చిన విద్యార్థులకు ఈ రోజు ఉదయం నుండి మెస్‌లలో భోజన సదుపాయం కల్పించక పోవడంతో విద్యార్థులు మంగళవారం వీసీ ఛాంబర్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్యు కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష -ార్యదర్శులు ఉడుత గణేష్, మర్రి మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు హాస్టల్ తెరిచిన మెస్ తెర్వకపోవడం సిగ్గుచేటు అని విద్యార్థులు ఆకలితో కాలి కడుపులతో అలమటిస్తున్న యూనివర్సిటీ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహారిస్తుండటం సిగ్గుచేటు అని, వేంటనే మెస్‌ను తెరచి విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు హాస్టల్స్ డైరెక్టర్ తో రిజిస్టర్ మల్లారెడ్డి తో మాట్లాడి వెంటనే హాస్టల్స్ ఓపెన్ చేయాలని కోరారు. మెస్ ను ప్రారంభిస్తామని రిజిస్టర్ హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు. ఈ విషయంపై ప్రస్తుతం హాస్టల్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఆచార్య శ్రీనివాసరావు రాజీనామా చేశారు. కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రాజు, సురేష్,రాధికా, రవలి,లాస్య, రేణుక, సిరి ప్రియాంక, ప్రవళిక, సుజిత, కల్పన,లావణ్యలతో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ధిక్కార స్వరం ప్రొఫెసర్ బుర్ర రాములు

### బార్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తీగల జీవన్.




**కేయూ క్యాంపస్, నేటిధాత్రి :**
ఎక్కడ అణిచివేత ఉంటుందో, ఎక్కడ ప్రజల హక్కులు హరించబడుతాయో అక్కడ బుర్ర రాములు ఎదురు నిలబడి మూగబోయిన గొంతుకల గుంతుకై వారికీ అండగా నిలబడే వారని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ అన్నారు. ఈ రోజు బుర్ర రాములు 13వ వర్ధంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద పిడిఎస్యు యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ హక్కుల దిక్కార స్వరం బుర్ర రాములునీ, రెండు తెలుగు రాష్ట్రాలలో అణిచివేతకు గురైతున్న ప్రజల పక్షన నిలబడి తాను మరణించేంత వరకు అణగారిన వర్గాల హక్కులకై పోరాడిన ఉక్కు మనిషి వారని, వారు అందించిన స్ఫూర్తిని అందిపుచ్చుకొని, సమాజంలో జరుగుతున్న అసమానతలపై, వివక్షతపై ప్రశ్నిస్తూ పోరాటం చేయాలని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతు, విద్యారంగంలో ఉన్న సమస్యలపై పోరాడుతూ, శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడాలని సమసమాజ సమసమాజ స్థాపనకై పోరాడాలని, అలాగే బుర్ర రాములు సర్ కలలు కన్నా ఆశయ సాధన కోసం పిడిఎస్యు విద్యార్థులుగా పోరాడుతామని వారన్నారు. అలాగే వారి చిత్ర పటానికి రాములు కుమార్తె సృజన పిడిఎస్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి విజయ్ ఖన్నాలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర నాయకులు సూత్రపు అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు రంజిత్, పిడిఎస్యు యూనివర్సిటీ మాజీ కార్యదర్శి శ్రావణ్, యూనివర్సిటీ అధ్యక్షకార్యదర్శులు, గణేష్, మహేష్, అర్జున్, వంశీ,రవి, సురేష్, డింపు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుడు మృతి



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల గోపాల్ వాడలో నివాసం ఉండే గడిగొప్పుల సదానందం రామకృష్ణాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ (పి డి)గా విధులు నిర్వహించేవాడు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మలకపల్లిలో ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా ఎన్నికల విధులు నిర్వహించి తిరుగు ప్రయాణంలో సోమవారం రాత్రి 11 గంటల సమయం చాతిలో నొప్పి రావడంతో అదే నొప్పితో ఇంటికి చేరుకొని ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో గల వసుధ హాస్పిటల్‌కు వెళ్లగా సుమారు 9 గంటల ప్రాంతంలో పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటు వచ్చిందని,పరీక్షలు నిర్వహిస్తుండగానే మరొక మారు గుండెపోటు రావడంతో మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు.

## ఎంపీ ఎన్నికల్లో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు

### డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ

**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి :**
జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తన కార్యక్రమం లో మాట్లాడుతూ సోమవారం రోజు జరిగిన లోక్సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ మరియు తెలంగాణ రాష్ట్ర పరిధిలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అనుబంధ సంఘాల అధ్యక్షులకు జిల్లా ప్రజాప్రతినిధులకు మండల అధ్యక్షులకు మండల ప్రజా ప్రతినిధులకు గ్రామ అధ్యక్షులకు గ్రామ ప్రజా ప్రతినిధులకు మరియు అధికారులకు పోలీసు అధికారులకు ప్రతి శాఖల ఉన్నత అధికారులకు ముఖ్యంగా వరంగల్ పార్లమెంట్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి శ్రీ కడియం కావ్య గెలుపుకై అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని రామకృష్ణ అన్నారు. రామకృష్ణ గారు మాట్లాడుతూ తెలంగాణ మొత్తంలో దాదాపు 14 సీట్లు గెలిపించుకోవడం ఖాయం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తథ్యం అంటూ చెప్పుకొచ్చారు



రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అవడం కాయం అని డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల అన్నారు.

## దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడం నా జన్మ ధన్యమైంది

### డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

**కాటారం, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని దన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు విజయరమణ రావు, మక్కాన్ సింగ్, ప్రేమ్ సాగర్ రావు, గండ్ర సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యేలను స్వామి వారి శేష వస్త్రాలతో మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు. అనంతరం.. స్వామి వారి తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు. అనంతరం.. ధన్వాడలో మంత్రి శ్రీధర్ బాబు స్వగృహంలో డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడం తన జన్మధన్యమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతుందని రాష్ట్రంలో 12 నుండి 14 స్థానాలు కాంగ్రెస్ గెలవబోతుంది అన్నారు



కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు రాహుల్ గాంధీ చేసిన బస్సు యాత్ర పాదయాత్రతో ఇండియా కూటమి ఏర్పడుతుందని తెలిపారు ప్రజలు మాత్రం ఇండియా కూటమి వైపే ముగ్గు చూపాలని బట్టి విక్రమార్క పేర్కొన్నారు రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ విజయానికి ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు తో పాటు పెద్దపల్లి రామగుండం భూపాలపల్లి ధర్మపురి మంచిర్యాల ఎమ్మెల్యేలు. విజయ రామారావు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ గండ్ర సత్యనారాయణ రావు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రేమ్ సాగర్ రావు డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షం....అపార నష్టం

- గాలి దుమారంతో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు.
- తప్పిన పెను ప్రమాదం.

**నల్లబెల్లి, నేటిధాత్రి:**
మండలంలో అకస్మాత్తుగా గాలి దుమారంతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించడంతో భారీగా పంట నష్టం తో పాటు ఆస్తి నష్టం జరిగిన సంఘటన మంగళవారం సాయంత్రం మేడేపల్లి, రాంపూర్ గ్రామాలలోచోటు చేసుకుంది ఒక్కసారిగా వచ్చిన గాలి దుమారంతో విద్యుత్ స్తంభాలతో పాటు చెట్లు , నేలకొరిగాయి దీంతో రాకపోకలకు , విద్యుత్ కు తీవ్ర అంతరాయం ఏర్పడిందని పలువురు ప్రజలు వాపోయారు అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన వరి ధాన్య రాశులు వడగళ్ల వానతో తడసి ముద్దవ్వడంతో అపార నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా గ్రామంలోని పలు ఇండ్ల పైకప్పుల తో పాటు ఇల్లు కూలిపోవడంతో బాధితులు ఎటు దిక్కు తోచగా కంటతడి పెట్టుకున్నారు అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే సంబంధిత అధికారులచే నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని పలువురు కోరారు.





### తప్పిన పెను ప్రమాదం..

మండల కేంద్రంలో ఒక్కసారిగా గాలి దుమారం బీభత్సం సృష్టించడంతో యూనియన్ బ్యాంక్ వద్ద గోడ కూలి రేకులు ధ్వంసం కాగా ఆ సమయంలో వ్యక్తులు ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో బ్యాంకు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు కాగా బ్యాంకు సిబ్బందికి చెందిన రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయని సిబ్బంది పేర్కొన్నారు.





# వారణాసిలో మోడీ నామినేషన్



- వరుసగా మూడోసారి ఇక్కడినుంచే పోటీ
- కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా, సిఎం యోగి
- ఎన్డిఏ నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరు

**వారణాసి,నేటిధాత్రి:**
సార్వత్రిక ఎన్నికల పోరులో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం తన సిటింగ్ నియోజకవర్గం వారణాసి నుంచి నామినేషన్ వేశారు. కీలక ఎన్డీఏ నేతలు వెంటరాగా.. ఉదయం జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ స్థానం నుంచి ప్రధాని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. నామినేషన్ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తదితరులు మోదీ వెంట రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు. దీనికి ముందు కాశీలోని దశాశ్వమేధ ఘాట్ వద్ద ప్రధాని పూజలు నిర్వహించారు. అక్కడే క్రూజ్ షిప్‌లో పర్యటించారు. కాలభైరవ ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం యోగితో కలిసి మోదీ.. ఆరు కిలోమీటర్ల మేర భారీ రోడ్‌షో నిర్వహించిన సంగతి తెలిసిందే.



అనంతరం కాశీ విశ్వనాథుడి ఆలయంలో పూజలు చేశారు. రాత్రి ఇక్కడే బస చేశారు. నామినేషన్ నిమిత్తం మోదీ పర్యటన ఏర్పాట్లను హోంశాఖ మంత్రి అమిత్‌షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ బన్సల్ చాలా రోజుల నుంచి వారణాసిలో ఉండి పనులను చక్కబెట్టారు. ఇక, ఈ రోజు ఉదయం మోదీ 'ఎక్స్' వేదికగా ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశారు. కాశీతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఏడో విడతలో జూన్ ఒకటిన ఈ స్థానానికి పోలింగ్ జరగనుండగా.. నామినేషన్ దాఖలు చేయడానికి గడువు నేటితో ముగియనుంది. ఇక్కడ ప్రధానిపై కాంగ్రెస్ నుంచి యూపీ రాష్ట్ర పార్టీ శాఖ అధ్యక్షుడు అజయ్‌రాయ్ నిలబడిన సంగతి తెలిసిందే. మోదీపై ఈయన పోటీ చేయడం వరుసగా మూడోసారి కావడం గమనార్హం. 2014లో ప్రధాని తొలిసారి ఇక్కడ పోటీ చేయగా.. 56శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కి కేవలం 75వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరఫున అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా.. అజయ్‌రాయ్‌కి 14శాతం ఓట్లు దక్కాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి లోక్ సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. వరసగా మూడోసారి ఇక్కడి నుంచి మోదీ బరిలోకి దిగారు. 2019, 2014లో కూడా వారణాసి నుంచి మోదీ పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. నామినేషన్ వేసిన తర్వాత రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో పార్టీ కార్యకర్తలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. వారణాసిలో లోక్‌సభ అభ్యర్థిగా మరోసారి పోటీచేస్తున్న నరేంద్ర మోదీ సోమవారం ఆరు కిలోమీటర్ల మేర పట్టణంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. విద్యా రంగ సంస్కర్త మదన్‌మోహన్ మాలవీయా విగ్రహానికి పూలమాల సమర్పించి యాత్రను ప్రారంభించారు. రోడ్‌షోలో ఆయన వెంట యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ ఉన్నారు. ప్రధానమంత్రికి ఆహ్వానం పలుకుతూ, కనీసం వంద చోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటుచేశారు. కాషాయ దుస్తులు ధరించిన మహిళలు రోడ్డుకు అటు ఇటు పెద్దఎత్తున గుమిగూడి రోడ్‌షోకు స్వాగతం పలికారు. నరేంద్రమోదీపై పూలవర్షం కురిపించారు.

# ఇండియా,ఎన్డీఏ కూటమిలకు షాక్



## ప్రాంతీయ పార్టీలదే ఇక హవా

- బీఆర్ఎస్, వైకాపాలు కీలక భూమిక పోషిస్తాయి
- కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు తిరస్కరించారు
- బీఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి పనిచేశారు
- కేసీఆర్ బస్సుయాత్రతో అనుకూలంగా పరిస్థితులు
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల,నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయన్నారు. ఇకపోతే ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్‌గా నడిపింది. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయన్నారు. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చిందన్నారు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఈ రెండు పార్టీల వైఖరి ఉందని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు. రైతాంగమంతా కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు కర్రుకాల్చి వాత పెట్టినట్టు అర్థమైంది. ఆ వ్యతిరేకత ఓట్ల రూపంలో కనబడుతుంది. ఆడబిడ్డల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్రమైన వ్యతిరేకత కనబడింది. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 100 రోజుల్లో 2500 ఇస్తామన్నారు. తులం బంగారం, స్కూటీ అన్నారు.. ఈ హామీలు నెరవేరలేదు. మంచినీళ్ల కోసం బిందెలు పట్టుకుని రో÷-డడెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మహిళలు ఈ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి లేదు. 4 వేల పెన్షన్ ఇవ్వలేదు. ఈ ఐదు నెలల కాలంలో కాంగ్రెస్‌కు



తోడైంది ఏం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ పట్ల కూడా తెలంగాణ ప్రజలకు సానుకూలత లేదు. తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలను గెలిపించినా ఏం అభివృద్ధి జరగలేదు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పిరం అయిన తర్వాత మోదీ మీద వ్యతిరేకత కనబడుతుంది. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను అర్థం చేసుకుని 17 నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాం. 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించి సామాజిక సమతూకాన్ని పాటించి, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేసిందని కేటీఆర్ తెలిపారు. బలమైన సీనియర్ నాయకులను పోటీలో పెట్టాం. కాంగ్రెస్ పార్టీ మాత్రం చివరి నిమిషంలో వచ్చిన పారాచూట్ లీడర్లకు సీట్లు కేటాయించింది. బీజేపీ అభ్యర్థులు ఆరేడుగురు, కాంగ్రెస్‌లో నలుగురు అభ్యర్థులు మా పార్టీ నుంచి పోయిన వారే ఉన్నారు. దీంతో ఆ పార్టీ అభ్యర్థుల పట్ల విముఖత కనబడింది. మా అభ్యర్థుల పట్ల ప్రజల్లో సానుకూలత కనబడింది. ఇవాళ రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటలు పట్టించే పరిస్థితి గులాబీ దండు తీసుకొచ్చింది. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు వ్యవహారం నడుస్తోంది. ఆరేడు సీట్లలో కాంగ్రెస్ పార్టీ బలహీనమైన నాయకులను పెట్టింది. కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి ఇలా ఆరేడు సీట్లలో డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించాడు. కిషన్ రెడ్డి కంటే ఎక్కువ రేవంత్ రెడ్డి కష్టపడ్డాడు అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులం దరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర తో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.



# సమస్యలపై సింగరేణి కార్మికుల్లో ఆశలు

## కోల్ ఇండియా జీతాల కోసం డిమాండ్

**రామగుండం,నేటిధాత్రి:**
సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహి స్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయవనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్థాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది.ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.

# భారీ రద్దీ



- హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణికుల రాక
- పంతంగి టోల్‌గేట్ వద్ద భారీగా రద్దీ
- ఎల్బీనగర్-మియాపూర్ మధ్య మెట్రోకు తాకిడి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
విజయవాడ -హైదరాబాద్ రహదారిపై మరోమారు వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ సహా తెలంగాణ ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వెళ్లిన వారు తిరుగు ప్రయాణమయ్యారు. సోమవారం సాయంత్రం నుంచే వాహనాల రాక మొదలయ్యింది. ఈక్రమంలో మంగళవారం ఉదయం నుంచి వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. ఏపీలో ఓటింగ్ ముగియడంతో ఓటర్లు తమ వాహనాలలో తెలంగాణకు తిరుగు ప్రయాణం కావడంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం నుంచి ఒక్కసారిగా రద్దీ పెరిగింది. ఓటు హక్కు వినియోగించుకుని ఏపీ నుంచి తిరిగివస్తున్న ఓటర్ల వాహనాలతో చౌటుప్పల్ పంతంగి టోల్ ఎ÷-లాజా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏపీతోపాటు కోదాడ, ఖమ్మం నుంచి అధిక సంఖ్యలో ఓటర్లు తిరిగివస్తున్న హైదరాబాద్ బాట పట్టారు. ఆఫీసులు, పనులు, వ్యాపారాలు ఉండటంతో సొంతూళ్లకు వెళ్లిన వారు ఒకేసారి తిరుగు ప్రయాణం కావడంతో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాగా శనివారం, ఆదివారం హైదరాబాద్ నుంచి విజయవాడకు వాహనాలు క్యూ కట్టగా రహదారి కిక్కిరిసిపోయిన కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ కావడం తెలిసిందే. తాజాగా సైతం అదే పరిస్థితి కనిపిస్తోంది. దాంతో పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. ఇదిలావుంటే హైదరాబాద్ మెట్రోకు కూడా తాకిడి పెరిగింది. హైదరాబాద్ మెట్రో రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు సొంతూళ్లకు వెళ్లిన వారు తిరిగిరావడంతో మెట్రోలో రద్దీ పెరిగింది. ప్రధానంగా ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వైపు రైళ్లలో ఎక్కువ మంది ప్రయాణించారు. సాధారణంగా ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు మెట్రో సేవలు ప్రారంభమవుతాయి. కానీ, మంగళవారం 5.30 నుంచే రాకపోకలు మొదలయ్యాయి. రద్దీ దృష్ట్యా మరిన్ని ట్రిప్పులు నడిపే అవకాశముంది. ఈ రూట్లో రైళ్లన్నీ క్రిక్కిరిసి పోయాయి.

# కవితకు మళ్లీ నిరాశ

## 20వ తేదీ వరకు కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ ఆశించిన బీఆర్ఎల్సీ కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. ఆమె బియిల్ ఇవ్వని కోర్టు కస్టడీని మాత్రం పొడగించింది. మంగళవారంతో జుడీషియల్ కస్టడీ ముగిసినప్పటికీ మే 20 వ తేదీ వరకు పొడగిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం కీలక విచారణ జరిగింది. కవితకు మరో 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ పొడగించాలని కోర్టును ఈడీ కోరింది. 8 వేల పేజీలతో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేశామని ఈడీ తెలిపింది. దీంతో జుడీషియల్ కస్టడీని పొడగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై మే 20 న విచారణ జరుపుతామని రౌస్ అవెన్యూ కోర్టు పేర్కొంది.

# అంచనాకు అందని ఓటరునాడి

- పెరిగిన ఓటింగ్ శాతంతో అందరిలోనూ ధీమా
- రాష్ట్రవ్యాప్తంగా 3శాతం వరకు పెరిగిన ఓట్లు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఓటరు నాడిని అంచనా వేయడం అంత సులువైన పనికాదని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మరోసారి నిరూపించింది. గతంలో ఓటు వేసిన తరువాత ఓటరు ఏదో ఒకరకంగా తానెవరివైపు మొగ్గుచూపారో చెప్పకనే చెప్పే పరిస్థితులు ఉండేవి. ఐదు నెలల క్రితం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కానీ, సోమవారం లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో కానీ పోలింగ్‌బూత్‌కు వచ్చిన ఓటరు తన అభిప్రాయాన్ని వెల్లడించేందుకు సుముఖత చూపలేదు. ఫలితంగా అభ్యర్థులు, ఆయా పార్టీల్లో మరింత ఉత్కంఠ పెరిగింది. ఈ ఎన్నికలు ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం అన్నది ఓటింగ్ సరళిని బట్టి అర్థం చేసుకోవడం కష్టంగా మారింది. అయితే పార్టీలన్నీ తమకే అనుకూలమని చెప్పుకుంటున్నాయి. ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అక్కడి మొత్తం ఓటర్లు, నమోదైన పోలింగ్ శాతం, అందులో పార్టీల వారీగా పోలైన ఓట్లను అంచనా వేయడం, అదీ మౌనముద్రలోకి జారుకున్న ఓటరు స్థితిని పరిగణనలోకి తీసుకొని అంచనా వేయడం దుర్లభమే అవుతుందని రాజకీయ పరిశీలకులకు చెప్తున్నారు.



రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు సోమవారం పోలింగ్ ముగిసిన తర్వాత ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ సాయంత్రానికి వేగం పుంజుకుని గత ఎన్నికల పోలింగ్ శాతాన్ని అందుకున్నది. ఆరేడు స్థానాల్లో రాష్ట్ర పోలింగ్ సగటు కన్నా ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. పట్టణ ఓటరు కన్నా గ్రామీణ ఓటరే ఎక్కువ చైత న్యం ప్రదర్శించాడు. ఫలితంగా పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. ఐదు నెలల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితికి, సోమవారం నాటి లోక్‌సభ ఎన్నికలకు ఏమాత్రం పొంతన లేకుండా పోయింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోటీపడిన అభ్యర్థులు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ శ్రేణులు పోలింగ్‌బూత్‌ల వద్ద మోహరించాయి. ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎవరు ఓట్లు వేశారు? ఎవరు వేయలేదో సరిచూసుకొని ఓటు వేయనివారిని పోలింగ్‌బూత్‌లకు రప్పించాయి. సోమవారం మాత్రం అటువంటి దృశ్యాలు కనిపించలేదు. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం వంటి స్థానాల్లో రాష్ట్ర సగటు పోలింగ్‌శాతం కన్నా ఎక్కువగా నమోదైంది. హైదరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవెళ్ల స్థానాల్లో రాష్ట్ర సగటుకన్నా తక్కువగా రికార్డు అయింది. ఎక్కువగా నమోదైన పోలింగ్ ఎవరికి అనుకూలం, ఎవరికి

ప్రతికూలం, పోలింగ్‌శాతం తక్కువగా నమోదైన నియోజకవర్గాల్లో ఎవరు లాభపడతారనేది అంచనాకు అందడం లేదు. జాతీయ పార్టీలు రెండూ తొలి నుంచీ ద్విముఖ పోటీగానే భావించాయి. ఈ భావనను, వాటి ఆశలను బీఆర్ఎస్ తలకిందులు చేసిందని పోలింగ్ సరళిని బట్టి అర్థమవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా 65 శాతం నమోదైంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన 62.72 శాతం కన్నా ఈసారి ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. ఈ శాతంలో కొంత మార్పు ఉండే అవకాశం ఉన్నది. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాల్లో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 62.72 శాతం పోలింగ్ శాతం నమోదు కాగా ఫలితాలు ఆశ్చర్యపరిచాయి. 2018లో రెండోసారి 88 అసెంబ్లీ స్థానాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 9 ఎంపీ స్థానాలను గెలుచుకున్నది. మొత్తం మీద ఈ పెరిగిన పోలింగ్‌శాతం రాష్ట్రంలోని కాంగ్రెస్‌కు, కేంద్రంలో మూడోసారి అధికారం కో సం పోటీపడుతున్న బీజేపీకి కలిసి వస్తుందా? లేదంటే, తెలంగాణ బీఆర్ఎస్‌కు కలిసివస్తుందా అన్నది ఉత్కంఠగా మారింది.

# విద్యుత్ ఘాతంతో ఆరు మేకలు మృతి



**శాయంపేట, నేటిధాత్రి:**
విద్యుత్ షాకుతో ఆరు మేకలు మృతి చెందిన సంఘటన శాయంపేట మండలం నేరేడుపల్లిగ్రామానికి చెందిన బండి రవి మేకలు మంగళ వారం మేతకు వెళ్లాయి అక్క డ ఉన్న విద్యుత్తు స్తంభం విద్యుత్ సరఫరా వల్ల దానికి తగిలిన దాని సమీపంలోకి వెళ్లిన మేకలు విద్యుత్ షాకుకు గురై మృతి చెందాయి.దీని విలువ సుమారుగా 80 వేల రూపాయలు ఉంటుందని తెలపడం జరిగింది.ఎర్త్ వైరుకు విద్యుత్ సరఫరా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. మృత్యువాత పడ్డ మేకలకు ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరడమైనది.

# ఎమ్మెల్యే పదవికి కేటీఆర్ రాజీనామా చేయాలి

➤విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ

➤సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి



**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
పార్లమెంటు ఎన్నికల్లో విచ్చలవిడిగా మద్యం, డబ్బులు పంపిణీ చేసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావు దిగజారుడు రాజకీయాలకు పాల్పడ్డడని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన కేటీఆర్ పై మండిపడ్డారు. ఏ ఎన్నికల్లో కూడా మద్యం, డబ్బులు పంచనని చెప్పి కేటీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో విచ్చలవిడిగా మద్యం, డబ్బులు పంపిణీ చేసి గెలిచారని ఫైర్ అయ్యారు. మళ్లీ తన అనుచరులతో లోక్ సభ ఎన్నికల్లో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ మద్యం, డబ్బులు పంపిణీ చేస్తూ అడ్డంగా దొరికిపోయాడన్నారని, నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకుల పై కేసులు కూడా నమోదైనట్లు స్పష్టం చేశారు. సిరిసిల్లను కేటీఆర్ అభి వృద్ధి చేసి నట్లయితే ఓటర్లు గుర్తించేవారని, ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే, దిగజారుడు రాజకీయాలు చేసినందుకు బాధ్యత వహిస్తూ కేటీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని సవాలు విసిరారు. పార్లమెంటు ఎన్నికల్లో స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, రాష్ట్ర నాయకులు నాగుల సత్యనారాయణ, గడ్డం నర్సయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, నాయకులు వైద్య శివప్రసాద్, శ్రీకాంత్, కుడిక్యాల రవికుమార్, గుండ్లపెల్లి గౌతమ్, ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాట్సప్ మెసేజ్‌లతో బెదిరింపులకు పాల్పడుతున్న విలేకరి

**వనపర్తి నేటిధాత్రి :**
వనపర్తి పట్టణనికి చెందిన దీర్ఘకాలంగా పని చేస్తున్న ఒక విలేకరికి కొల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన విలేకరి వాట్సప్ లో మీసేజ్‌లు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారు . ఇట్టి విలేకరి వనపర్తిలో వ్యాపారులను అధికారులను కలుకిని నేను గతంలో వనపర్తి లో పేరు మోసిన దినపత్రికలో పనిచేశానని పోలీస్ స్థాయి నుంచి రెవెన్యూ ఆర్ అండ్ బి చీఫ్ సెక్రటరీ స్థాయి వరకు నాకు పరిచయాలు ఉన్నాయని ఏమైనా పని ఉ ంటే క్షణాల్లో చేపిస్తానని చెప్పి పబ్బం గడువు కుంటున్నారు వనపర్తి పట్టణంలో కొన్ని దినపత్రికలో ఎలక్ట్రానిక్ మీడియాలో పని విలేకరుల కు యజమాన్యం జీతభత్యాలు ఇవ్వదు నిజాయితీ గా పని చేసే విలేకరులను నాలుగు లైన్ల వార్త ఐదు లైన్ల వార్త రాసి విలేకరిని అడ్డం పెట్టుకొని దొంగ వ్యాపారాలు చేస్తున్నారని వాట్సాప్ గ్రూపులో మెసేజ్ పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇట్టి విలేకరిపై వనపర్తిలో విలేకరుల సంఘాలు దృష్టి కేంద్రీక రించి దూరంగా పెట్టాలని నిజాయితీగా ఉన్న విలేకరులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. పత్రిక ఎలక్ట్రానిక్ మీడి యా యజమానులు జీతభత్యాలు ఇవ్వకపోవడంతో కిరాణం జనరల్ రియల్ ఎస్టేట్ ఇతర వ్యాపారాలు నిర్వహించుకుం టున్నారు . కొల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన విలేకరి వాట్సాప్ గ్రూప్ లో పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారు అవినీతి అక్రమాలు చేస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలి కానీ వాట్సాప్ గ్రూపులో పెట్టి ఇబ్బందుల గురి చేయడం ఆయన నిరంకుశ పాలనకు అవినీతి రాజరికపాలను అంతం చేయాలని నిజాయితీతో బతుకుతున్న విలేకరుల కు అండగా మేధావులు అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు విద్యావంతులు నిజాయితీపరులు ఈ విలేకరి బెదిరింపు లకు అడ్డు కట్టు వేయాలని కోరుతున్నారు

# నాకోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు

➤మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్



**మహబూబాబాద్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మీడియాతో మాట్లాడారు. బలరాం నాయక్ మాట్లడుతూ గత రెండు నెలలుగా నాకోసం, నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన మహబూబాబాద్ పార్లమెంటు ఇంఛార్జి మంత్రి,పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గ ఎమ్మెల్యేలకు,కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు, మిత్రపక్షాలకు,మీడియా మిత్రులకు ప్రతీ ఒక్కరికీ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు. జూన్ 4 న వెలువడే ఎన్నికల ఫలితాలలో తల్లి సోనియా గాంధీ ఆశీస్సులతో, మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో, వారి అండదండలతో, దీవెనలతో నేను ఎంపీగా గెలుస్తున్నాను. ప్రజల అభిమానమే నాకు బలం ఆ బలంతోనే అత్యధిక మెజారిటీతో మహబూబాబాద్ ఎంపీగా గెలుస్తున్నాను, నా కోసం కష్టపడిన ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటాను. ఈ సందర్భంగా మరోసారి ప్రజలందరికీ నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సమావేశంలో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మరియు బ్లాక్ కాంగ్రెస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు ధైర్యంగ ఉండాలి

ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది : ఎమ్మెల్యే జీఎస్ఆర్



**గణపురం, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి అధైర్య పడద్దని ధైర్యంగా ఉండాలని భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం రాత్రి కురిసిన అకాల వర్షంతో తడిసిన వడ్ల కొనుగోలు కేంద్రాలని మరియు నెలకొరిగిన పంటను పరిశీలించి రైతులకు ధైర్యాన్ని అందించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వీరి వెంట మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ మండల వైస్ ఎంపీపీ విడుదలైన అశోక్ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి చోట మియా అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ మాజీ సర్పంచి దేవేందర్ గౌడ్ ఎంపిటిసి మోటపోతుల శివ శంకర్ గౌడ్ ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి నాయకులు రైతులు అధికారులు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

➤కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్

➤మృతుని కుటుంబానికి 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

➤సీపీఐ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో రాస్తారోకో



**చేర్యాల, నేటిధాత్రి :**
రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మహమ్మద్ యాకుబ్ పాషా (29) మృతి చెందాడని ఆరోపిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో యువకుడి కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగిన సంఘటన మంగళవారం చేర్యాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. భాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబ్ పాషా(29) వృత్తి రీత్యా లారీ డ్రైవరుగా పనిచేస్తున్నాడు. గత రాత్రి చేర్యాల నుండి సిద్దిపేటకు వెళ్తుండగా చేర్యాల మండలం తాడూరు క్రాసింగ్ వద్ద రోడ్డు మరమ్మత్తు పనులు జరుగుతుండగా రోడ్డు కాంట్రాక్టర్ ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో బైక్ అదుపు తప్పి కల్వర్టుకు ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. యువకుడు మహమ్మద్ యాకుబ్ పాషా రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని ఆరోపిస్తూ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులు,లారీ డ్రైవర్లు చేర్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి గంట పాటు ఆందోళనకు దిగారు. ఈ సంధర్బంగా అందె అశోక్ మాట్లాడుతూ.. రోడ్డు మరమ్మత్తు పనులలో భాగంగా కాంట్రాక్టర్ ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతోనే యువకుడు మహమ్మద్ యాకుబ్ పాషా మృతి చెందినట్లు తెలిపారు. గతంలో సైతం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పలువురు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన మృతుడు యాకుబ్ బాబా కుటుంబానికి రోడ్డు కాంట్రాక్టర్,ప్రాజెక్ట్ మేనేజర్ 15లక్షల ఎక్సగ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మృతుడి కుటుంబ సభ్యులు, లారీ డ్రైవర్లతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**దూలిమిట్ట, నేటిధాత్రి :**
భారత పార్లమెంటరీ, ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బీఆర్ఎస్ నాయకులు అపహాస్యం పాలు చేస్తూ, శాంతియుతంగా జరుగుతున్న ఎన్నికల పోలింగ్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల చేత మా పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి రాకేష్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులపై భౌతిక దాడులకు పాల్పడుతున్న, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తన అనుచర వర్గంపై ఎలక్షన్ కమిషన్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దుల్మిట్ట మండల నాయకులు గద్దల మహేందర్ అన్నారు. దేశంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు ఉల్లంఘించి, ప్రజాస్వామ్యాన్ని ఖూనిచేస్తూ, చేర్యాల మండలంలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాల వద్ద కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించడం గమనించి ప్రశ్నించిన, కాంగ్రెస్ పార్టీ నాయకులపై భౌతిక దాడులకు పాల్పడడం జరిగింద న్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశత్వం నియంతృత్వంతో,కూడిన పరిపాలన సాగిందని భావించిన, ప్రజానీకం కాంగ్రెస్ ప్రజాపాలనకు పట్టం కడితే ప్రజాస్వామ్య యుతంగా గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ను ఓర్వలేక, మా పార్టీ నాయకులపై దాడులను ప్రేరేపించిన, జనగామ ఎమ్మెల్యే గారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ ప్రాంతపు చైతన్యవంతమైందని, ప్రజలు రాజకీయాలను గమనిస్తూ ఉంటారని, మీ ఆటలు ఎక్కువ రోజులు ఇక్కడ సాగనివ్వమని మీరు ఇలాగే ప్రవర్తిస్తే తగిన



గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు. కావున ఈ సంఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించి బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, ఈ సంఘటనకు బాధ్యులైన వారి పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నరు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ కైవసం

➤జాతీయ పార్టీలను దీటుగా ఎదుర్కొన్నాం

➤బీజేపీని గెలిపించేందుకే రేవంత్ రెడ్డి ఎక్కువ కష్టపడ్డాడు

➤రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత

➤బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్



**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటుం దని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకు ంట్ల తారక రామారావు అన్నారు. మంగ ళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో కేటీఆర్ మాట్లాడు తూ బిఆర్ఎస్ శ్రేణులు అద్భుతం గా పనిచేసే జాతీయ పార్టీలకు ముచ్చెమట లు పట్టించాయని అన్నారు. తమ అధినేత కేసిఆర్ చేసిన రోడ్ షోలు, బస్సు యాత్రలతో ప్రజల్లో చైతన్యం వచ్చి బిజెపి, కాంగ్రెస్లను ఎన్నిక ల్లో ప్రజ లు తిరస్కరించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ పై ఎన్ని కుట్రలు చేసినా, తమ నాయకులను లాక్కుపోయినా కార్యకర్త లు మాత్రం పార్టీ కోసం అలుపెరగకుండా కష్టపడ్డారని కితాబి చ్చారు. ప్రస్తుతం రెండు జాతీయ పార్టీలకు కూడా స్పష్టమైన మెజారిటీ వచ్చే అవకాశం లేదని, కేంద్రంలో ప్రాంతీయ పార్టీల హవానే కొనసాగనుందని ఈ సంద ర్భంగా కేటీఆర్ జోస్యం చెప్పారు. బిజెపి కాంగ్రెస్‌లకు పోటీ చేయడానికి అభ్య ర్థులే లేరని బిజెపిలో ఐదు మంది, కాంగ్రెస్లో ఆరు మంది అభ్యర్థులు తమ పార్టీ నుంచి వెళ్ళిన వారేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని,ఆ విషయం పార్లమెంటు ఎన్నికల్లో చూడనున్నామని అన్నారు. రెండు జాతీయ పార్టీలకు ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టారని ఈ సందర్భంగా కేటీఆర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ అభ్యర్థులను గెలిపించుకునే కన్నా బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు ఎక్కువ కష్టపడ్డాడని ఎద్దేవా చేసిన కేటీఆర్,చాలాచోట్ల కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందని ఆరోపించారు.జాతీయ పార్టీలు ఎంత కుట్ర చేసినా రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ వెంటే ఉన్నారని పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ సీట్లు కైవసం చేసుకోబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశంలో వినయ్ భాస్కర్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు చక్రపాణి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళాచక్రపాణి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, దార్నం లక్ష్మి నారాయణ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో దళితులే క్రియాశీలకం

➤భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్.



**భద్రాద్రి కొత్తగూడెం, నేటిధాత్రి :**
దళితుల అభ్యున్నతి సాధికారత కోసం గతంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేసిందని, ప్రస్తుతం రాష్ట్రంతో పాటు దేశం లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉ ంటే దళిత, బలహీనవర్గాలకు మరింత మేలు జరిగే అవకాశం ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు, జాతీయ మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్ అన్నారు. భద్రాచలంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్, జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చింతిర్యాల రవికుమార్ మాట్లాడుతూ మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం విజయానికి దళితులందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించారని. మంగళవారం నాడు భద్రాచలంలోని జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తెచ్చి చట్టబద్ధత చేయడం, ఆహార భద్రతా చట్టం, భూ పంపిణీ చట్టం, బ్యాంకుల జాతీయికరణ, పబ్లిక్ రంగ సంస్థల ఏర్పాటు లాంటి చట్టాల ద్వారా దళిత, గిరిజన, బలహీన వర్గాల బహుముఖ అభి వృద్ధికి పాటుపడింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ కేవలం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తు పబ్లిక్ రంగాన్ని మెత్తం ప్రైవేటు చేస్తూ, దేశ సంపదను వారికి దొచిపెడుతోందని, దేశంలో బీజేపీని గద్దె దించితే దళిత గిరిజనుల, బలహీనవర్గాలకు రక్షణతో పాటు రిజ్వేషన్లు ఉంటాయని దీనిని గమనించి దళిత బహుజనులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను పార్లమెంటు అభ్యర్థిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలందరూ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తున్నారని చింతిర్యాల రవికుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఓటర్ల సేవలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**లక్షెట్టిపేట (మంచిర్యాల), నేటిధాత్రి:**
తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) వాలంటీర్లు తమ వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట ప్రాంతంలో ఎన్నికల కమిషనర్ ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు.వృద్ధులను, దివ్యాంగులను పోలింగ్ కేంద్రాలకు తీసుకు రావడంతో పాటు వారు పోలింగ్ బూత్ లోకి వెళ్ళడానికి సహాయం అందించారు. ఓటరు లిస్టు లో పేర్లను వరుస సంఖ్యలను చెప్పడం ఏ పోలింగ్ బూత్ లో ఓటు వేయాలో సూచించడంలో సహాయ పడ్డారు. ఓటర్లు క్యూలో రావడానికి సహాయ పడ్డారు. క్యూలో ఉన్న వారికీ మంచినీరు అందించారు. ప్రేమ్ కుమార్, వెంకటేష్, పింటు, కార్తీక్, విష్ణు విద్యార్థుల నాయకత్వంలో పలువురు వాలంటీర్ విద్యార్థులు ఓటరు సహాయక కార్యక్రమాలు చేపట్టారు ఎన్నికల అధికారులు విద్యార్థుల సేవలను ప్రశంసించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జైకిషన్ ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. ఇక ముందు కూడా సామజిక కార్యక్రమాలలో విద్యార్థులు పాలు



పంచుకుంటారని వారు ప్రకటించారు.

# యూజీడి పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
ఈ సందర్బంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివా సరావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివి జన్ పరిధిలోని శాతవా హన నగర్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,యూజీడీ వంటి అభి వృద్ధి పనులను నా ణ్యత ప్రమా ణాలతో చేపట్టాలని,నా ణ్యత విష యంలో ఎక్కడ రాజి పడ కూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసు కురావాలని కాంట్రాక్టర్‌కు సూచిం చారు. అదేవిధంగా డివిజన్ అభివృద్ధికి శాయశక్తు లా కృషి చేస్తాన ని,అన్నివేళలా ప్రజలకు అందుబా టులోకి ఉంటానని ఈ సంద ర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివి జన్ ఉపాధ్యక్షుడు పోతులరా జేందర్ కాలనీ వాసులు యాది రెడ్డి,రామ కోటే శ్వర రావు,కృష్ణ మూర్తి, అందె నరసింహ, మదన్, సీత రాముడు,వెంకట్రామి రెడ్డి, రామే శ్వర్,బాబు రావు,బసవ లింగ య్య,ప్రకాష్,బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యలో రాణించి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తా : శిరీష

విద్యార్థినిని సన్మానించిన కళాశాల యాజమాన్యం

**వనపర్తి నేటిదాత్రి :**
-భవిష్యత్తులో వైద్య విద్యలో రాణించి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తానని కే. శిరీష విద్యార్థిని ఆశాభావం వ్యక్తం చేసింది. వనపర్తి జిల్లా కేంద్రం లోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీ ఏచ్ డబ్ల్యు ఎఫ్ లో కే. శిరీష అనే విద్యార్థిని 461 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానం సంపాదించింది. వనపర్తి మండలం ఖాసీంనగర్ గ్రామంలోని కందిరీగ తండాకు చెందిన కే. శిరీష పేద గిరిజన కుటుంబంలో జన్మించింది. పట్టుదల, లక్ష్యంతో చదువుకొని కళాశాలలో మొదటి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ. ప్రభు లింగం, కరస్పాండెంట్ ఎండి. చాంద్ పాషా, యాజమాన్య సభ్యులు రామ్ రెడ్డిలు విద్యార్థినిని




శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డురాదని కృషి, పట్టుదల ఉంటే ఏరంగంలోనైనా రాణించవచ్చని చెప్పారు. భవిష్యత్తులో ఎంచుకున్న రంగంలో విజయం సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. మంచి ఫలితాలు సాధించేందుకు సహకరించిన కళాశాల యాజమాన్యం సభ్యులకు విద్యార్థిని శిరీష ధన్యవాదాలు తెలిపింది.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



**జగిత్యాల జిల్లా, నేటిధాత్రి :**
మేడిపల్లి మండల పరిధిలోని జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కోరుట్ల మండలం ఏకిన్ పూర్ గ్రామానికి చెందిన ఎన్నమనేని సుజన్ కుమార్ (40) దుర్మరణం పాలయ్యారు. సుజన్ కుమార్ కోరుట్ల నుండి మేడిపల్లి వైపు కారులో వస్తుండగా నిద్రమత్తులోకి జారుకోవడంతో అదుపుతప్పిన కారు అతివేగంగా చెట్టుకు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగి ఉ ంటుందని స్థానికులు తెలిపారు.

## తిహార్ జైలును పేల్చేస్తామని బెదిరింపు

**డేస్క్, నేటిధాత్రి:**
ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులో పెరిగాయి. ఇదే నెలలో నాలుగుసార్లు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. పాఠశాలలు, ఐజీఐ ఎయిర్‌పోర్ట్‌కి సైతం బెదిరిస్తూ గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్స్ పంపారు. తాజాగా మంగళవారం ఉదయం నగరంలోని నాలుగు హాస్పిటల్‌కు బెదిరింపులు వచ్చాయి. సాయంత్రం సమయంలో తిహార్ జైలును పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు అధికారులకు మెయిల్ పంపారు. ఈ మేరకు జైలు అధికారులు ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించారు. బాంబు బెదిరింపుల నేపథ్యంలో ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్న ఫెసిలిటీల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇవాళ ఉదయం నాలుగు ఆసుపత్రులకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయిన ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారులు తెలిపారు. జీటీబీ హాస్పిటల్, దాదా దేవ్ హాస్పిటల్, హెడ్గేవార్ హాస్పిటల్, దీప్‌చంద్ర బంధు హాస్పిటల్‌కు బాంబు బెదిరింపులు వచ్చినట్లు ఫైర్ సర్వీసు అధికారులు తెలిపారు.



బెదిరింపుల నేపథ్యంలో అప్రమత్తమైన అగ్నిమాపక దళం, బాంబు డిటెక్షన్ టీమ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్థానిక పోలీసు బలగాలు.. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు.

# ఎన్నికల్లో పోటీ చేయకుండా
# ప్రధాని మోదీపై నిషేధం విధించాలని పిటిషన్



**డేస్క్, నేటిధాత్రి:**
ఎన్నికల్లో పోటీ చేయకుండా ప్రధాని మోదీపై నిషేధం విధించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఎన్నికల ప్రసంగాల్లో ఆయన విద్వేషపూరిత ప్రసంగాలు చేశారని.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. జస్టిస్ విక్రమ్‌నాథ్, ఎస్‌సీ శర్మ నేతృత్వంలోని ధర్మాసనం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని పిటిషన్‌ను ఆదేశించింది. ఫాతిమా అనే మహిళ తరఫున న్యాయవాది ఆనంద్ ఎస్ జోంధాలే ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం.. ఎన్నికల్లో పోటీ చేయకుండా ప్రధానిపై ఆరేళ్లపాటు నిషేధం విధించాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా చూసేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. ఆ పిటిషన్‌ను సైతం కోర్టు తిరస్కరించింది. ఇంతకు ముందు ఢిల్లీ హైకోర్టులో ప్రధానికి వ్యతిరేకంగా పిటిషన్ దాఖలైంది. అయితే, ఢిల్లీ హైకోర్టు సైతం పిటిషన్‌ను తిరస్కరించింది. పిటిషనర్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాడని.. ఆ పిటిషన్ ఎన్నికల సంఘం పరిశీలనలో ఉన్న సమయంలో కోర్టును ఆశ్రయించడం ఏమాత్రం సరికాదని పేర్కొంది. ప్రధాని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనకు పాల్పడినట్టు ముందుగానే పిటిషనర్ ఓ నిర్ణయానికి సరికాదని హైకోర్టు తెలిపింది. ఏవిధంగా చూసినా పిటిషన్ విచారణకు అర్హత లేదని పేర్కొంటూ తోసిపుచ్చింది.

## గాజాపై ఇజ్రాయెల్ దాడి



**గాజా, నేటిధాత్రి:**
ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం కొనసాగుతూనే ఉంది. హమాస్‌ను తుదముట్టించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ బలగాలు విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలో గాజాలోని రఫా నగరంపై జరిగిన దాడిలో ఐక్యరాజ్యసమితిలో పనిచేసే ఓ భారతీయుడు మృతిచెందారు. యునైటెడ్ నేషన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ (%ఋూ%) విభాగంలో పనిచేస్తున్న ఆ వ్యక్తి తన వాహనంలో రఫాలోని యూరోపియన్ దవాఖానకు వెళ్తుండగా దాడి జరిగింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలుస్తున్నది. ఆయతో ఉన్న మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన వ్యక్తి భారత్‌కు చెందిన మాజీ సైనికుడని తెలుస్తున్నది. కాగా, ఈ ఘటనపై ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి అంటోనియో గుటెర్రెస్ స్పందించారు. ఐరాసకు చెందిన డీఎస్ఎస్ విభాగంలోని సభ్యుడు మరణించడం చాలా బాధాకం. ఈ ఘటనలో మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. రఫాలోని యూరోపియన్ దవాఖానకు వెళ్లుండగా ఈ ఘటన చోటుచేసుకున్నది. గాజాలో ఇప్పటివరకు ఐరాసకు చెందిన 190 మందికిపైగా సిబ్బంది మరణించారు. మానవతావాదంతో సహాయం చేసే కార్యకర్తలకు తప్పనిసరిగా రక్షణ కల్పించాలన్నారు. యూఎన్ సిబ్బందిపై జరిగిన అన్ని దాడులను ఖండిస్తున్నట్లు చెప్పారు. తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని, బందీలందరినీ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గూగుల్‌కు పోటీగా చాట్‌జీపీటీ సెర్చ్ఇంజిన్

**శాన్‌ఫ్రాన్సిస్కో, నేటిధాత్రి:**
గూగుల్‌కు పోటీగా కృత్రిమ మేధస్సుతో కూడిన సెర్చ్ ఇంజిన్ 'చాట్ జీపీటీ ఏఐ'ను త్వరలో ఆవిష్కరించబోతున్నట్టు 'ఓపెన్ ఏఐ' తాజాగా ప్రకటించింది. ఇంతకు ముందు తాము తీసుకొచ్చిన 'చాట్‌బోట్' మాదిరి ఇది కూడా ప్రజాదరణ పొందుతుందని కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. ఇంటర్నెట్‌లో ఏ విషయం వెతకాలన్నా 'గూగుల్'ను ఆశ్రయిస్తాం. ఒక సెర్చ్ ఇంజిన్‌గా గత 3 దశాబ్దాలుగా 'గూగుల్' తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నది ఈ ప్లాట్‌ఫామ్‌ను కంపెనీ నిత్యం అప్‌గ్రేడ్ చేస్తూ వస్తున్నది. అయితే ఏఐ సామర్థ్యాలతో చాట్‌జీపీటీ, చాట్‌బోట్ మార్కెట్లోకి రావటంతో.. గూగుల్ ఆధిపత్యానికి గండిపడింది. ఓపెన్ ఏఐ తన 'చాట్




బోట్'కు లభించిన జనాదరణ చూశాక, గూగుల్‌కు పోటీగా ఏఐ సెర్చ్ ఇంజన్‌ను తీసుకొస్తున్నది. ఇది ఇంటర్నెట్‌లోని సమాచారమంతా మనముందు ఉంచేలా చేస్తుందని, నెటిజన్‌కు ఒక సరికొత్త అనుభూతిని కలిగిస్తుందని కంపెనీ వర్గాలు తెలిపాయి.

## వ్యాపారవేత్త ఇంటి నుంచి రూ.72 లక్షలు సీజ్

**భోపాల్, నేటిధాత్రి:**
మధ్యప్రదేశ్‌లో ఓ వ్యాపారవేత్త ఇంటి నుంచి పోలీసులు సుమారు రూ. 72 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. భోపాల్‌లో అతని ఇంటి నుంచి ఆ సొమ్మును రికవరీ చేసుకున్నారు. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో.. మధ్యప్రదేశ్‌లో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నది. చిరిగిన, పాత నోట్లను మార్పిడి చేస్తు న్నట్లు ఆ వ్యాపారవేత్త తెలిపాడు. ఆర్బీఐ ఆమోదం పొందిన ఏజెంట్‌ను అని ఆ వ్యాపారి చెబుతున్నాడు. అశోకా గార్డెన్ లోకాలిటీలో ఉన్న ఇంట్లో పోలీసులు రెయిడ్ చేశారు. హవాలా జరుగు తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు ఆ ఇంట్లో సోదాలు చేశారు. ఒకే ఇంట్లో నుంచి 32 లక్షల నగదును సీజ్ చేసి ఆ ఇంటికి తాళం వేశారు. ఇక బైరాఘర్ ఏరియాలో ఉన్న అతని సహచరుడి ఇంటి నుంచి సోమవారం రోజున సుమారు 41 లక్షలు సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న డబ్బు గురించి ఆదాయపన్ను శాఖ అధికారులకు పోలీసులు తెలిపారు.



## యూపీలో కారు ప్రమాదం ఆరుగురు మృతి

**హాపూర్, నేటిధాత్రి:**
ఉత్తరప్రదేశ్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బ్రజ్‌ఘాట్ టోల్ ప్లాజా వద్ద ఓ కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆరు మంది మృతిచెందారు. ఓ ట్రక్కును కారు ఢీకొన్నది. సోమవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. అదుపు కోల్పోయిన కారు డ్రైవర్ తన వాహనంతో ట్రక్కును ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడ్డవారిని మీరట్ ఆస్పత్రిలో చేర్పించారు. అర్ధరాత్రి 12.30 నిమిషాలకు ప్రమాదం జరిగినట్లు ఎస్పీ అభిషేక్ వర్మ తెలిపారు.



## ప్రపంచంలోనే తొలి 6జీ డివైస్ ఆవిష్కరించిన జపాన్




**టోక్యో, నేటిధాత్రి:**
టోక్యో, ఆరో తరం (6జీ) ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించటంపై అనేక దేశాలు ప్రయోగాలు చేస్తున్న తరుణంలో జపాన్ కీలక ముందడుగు వేసింది. ప్రపంచంలో మొట్టమొదటి 6జీ డివైస్‌ను ఆ దేశం ఆవిష్కరించింది. 5జీ ఇంటర్నెట్‌తో పోల్చితే 20 రెట్లు అత్యధిక వేగాన్ని కలిగివుండే 6జీ డివైస్‌ను (నమూనా పరికరం) జపాన్‌లోని వివిధ టెలికం కంపెనీలు సంయుక్తంగా తయారుచేశాయి. 300 అడుగల ప్రాంతాన్ని కవర్‌చేసేలా 6జీ సేవల్ని అందించటం ఈ పరికరం ప్రత్యేకత. అయితే అందరూ భావిస్తున్నట్టు.. ఈ డివైస్ స్మార్ట్‌ఫోన్ కాదు. ఇదొక ప్రత్యేకమైన పరికరం. భారత్‌లో 5జీ సేవలు కొన్ని నగరాలకే పరిమితమైన సంగతి తెలిసిందే. దీంట్లో డాటా ప్రసారం 10 నుంచి 20 గిగాబైట్స్. జపాన్ తీసుకొచ్చిన 6జీ డివైస్..100 గిగాబైట్ల వేగంతో డాటాను ప్రసారం చేయగలదు. ఈ పరికరంతో నెటిజన్ తన టాస్క్‌ను కొన్ని సెకన్లలో పూర్తిచేయగలడు.

## ఐదు నెలల పసి కందును పీక్కుతిన్న పెంపుడు కుక్క..!!

**వికారాబాద్, నేటిధాత్రి:**
వికారాబాద్ జిల్లా తాండూర్‌లో విషాదం నెలకొంది. గౌతాపూర్‌లోని నాపరాతి పాలిష్ యూనిట్‌లో దత్తు, లావణ్య అనే దంపతులు కూలీలుగా పని చేస్తున్నారు. అయితే పాలిషింగ్ యూనిట్ యజమాని ఓ పెంపుడు కుక్కను పెంచుకుంటున్నాడు.



## నౌకల రూట్‌ను క్లియర్ చేసేందుకు బాల్టిమోర్ బ్రిడ్జ్ పేల్చివేత



**వాషింగ్టన్, నేటిధాత్రి:**
రెండు నెలల క్రితం అమెరికాలోని బాల్టి మోర్‌లో ఉన్న ఓ బ్రిడ్జ్‌ను నౌక ఢీకొన డంతో ఆ వంతనె కూలిన విషయం తెలిసిందే. అయితే భారీ ఎత్తున నదిలో స్టీల్ ఉండిపోవడంతో ఇప్పుడు దాన్ని పేల్చివేశారు. కార్గో షిప్ డాలిని చుట్టిన శిథిలాలను తొలగించేందుకు చాలా నియంత్రణతో స్టీల్ మెస్‌ను పేల్చిపేవ శారు. ఎటువంటి నష్టం జరగకుండా ఈ ప్రక్రియను చేపట్టారు. కూలిన బ్రిడ్జ్‌కు బాంబులు పెట్టి పేల్చివేశారు. అయితే రవాణా నౌకలు వెళ్లే రూట్‌ను క్లియర్ చేసే ప్రక్రియలో భాగంగా కూలిన బ్రిడ్జ్‌ను పేల్చి వేశారు. వాస్తవానికి వెదర్ సరిగా లేకపోవడం వల్ల రెండుసార్లు పేల్చివేతను సోమ వారం నిలిపివేశారు. డాలి నౌకను చుట్టిన ఇనుప ముక్కలను తీసివేసేందుకు మరో ప్లాన్ వేశారు. సుమారు 2.6 కిలోమీటర్ల దూరం ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జ్.. మార్చి 26వ తేదీన కూలింది. డాలి నౌక అదుపు తప్ప ఢీకొనడంతో ఆ బ్రిడ్జ్ కూలిన విషయం తెలిసిందే.




# హార్దిక్ పాండ్యాను ఎంపిక చేయవద్దన్న రోహిత్ శర్మ

## వెలుగులోకి సంచలన విషయాలు!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మధ్య విభేదాలు తారా స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2024 సీజన్ తుది దశకు చేరినా.. ఈ ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుందంట. ఈ సీజన్ ఐపీఎల్‌లో హార్దిక్ పాండ్యా సారథ్యంలో రోహిత్ శర్మ ఆడగా.. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్‌లో హిట్ మ్యాన్ సారథ్యంలో స్టార్ ఆల్‌రౌండర్ ఆడాల్సి ఉంది.

ఐపీఎల్‌లో హార్దిక్ పాండ్యా సారథ్యంలోని ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమైంది. వరుస పరాజయాలతో అందరి కన్నా ముందే టోర్నీ నుంచి నిష్క్రమించింది. హార్దిక్ పాండ్యాను కెప్టెన్ చేయడమే ఆ జట్టు ఆట తీరును దెబ్బతీసిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడం రోహిత్ శర్మతో పాటు ఆ జట్టు సీనియర్ ఆటగాళ్లందరికి ఇష్టం లేదని, దాంతో టీమ్ రెండు గ్రూప్‌లుగా విడిపోయిందనే ప్రచారం జరిగింది. మైదానంలోనూ ఈ ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు ఉన్నట్లు స్పష్టమైంది.

అయితే టీ20 ప్రపంచకప్ జట్టు ఎంపిక సమయంలోనూ ఈ ఇద్దరి మధ్య విభేదాలు కొనసాగినట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యాను ఎంపిక చేయవద్దని కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు ఛీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ సూచించారని ఓ జాతీయా వెబ్‌సైట్ ఓ కథనాన్ని ప్రచురించింది.



హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు ఇతర సెలెక్టర్లు వారి సూచనలను పట్టించుకోకపోవడంతో తప్పని పరిస్థితుల్లో హార్దిక్ పాండ్యాను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా టీ20 ప్రపంచకప్ అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ కూడా ప్రకటిస్తాడని పేర్కొంది. ప్రత్యామ్నాయ ఆటగాడు లేకనే హార్దిక్ పాండ్యాను జట్టులోకి తీసుకున్నామని అజిత్ అగార్కర్ సైతం టీమ్ ప్రకటన సందర్భంగా మీడియాకు చెప్పాడు.

ఐపీఎల్ 2024 సీజన్‌లో హార్దిక్ పాండ్యా దారుణంగా విఫలమయ్యాడు. కెప్టెన్సీ ఒత్తిడితో ఆల్‌రౌండర్‌గా తీవ్రంగా నిరాశపరిచాడు. 13 మ్యాచ్‌ల్లో 200 పరుగులు మాత్రమే చేసిన అతను బౌలింగ్‌లో 11 వికెట్లే పడగొట్టాడు.

ఇక ముంబై ఇండియన్స్ నుంచి నలుగురు ఆటగాళ్లు టీ20 ప్రపంచకప్‌కు ఎంపికయ్యారు. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా ప్రపంచకప్‌కు ఎంపిక చేసిన 15 మంది జట్టులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. జూన్ 1 నుంచి 29 వరకు అగ్రరాజ్యం అమెరికాతో పాటు వెస్టిండీస్ వేదికగా టీ20 ప్రపంచకప్ జరగనుంది.

## రాహుల్‌ను హత్తుకున్న గొయెంకా



ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కీలక మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలిచి ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలనే కసితో ఉంది. ఈ సమయంలో లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా, కెప్టెన్ రాహుల్ ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఆ ఫొటోలో గొయెంకా.. రాహుల్‌ను ప్రేమగా కౌగిలించుకున్నాడు. దాంతో, గొయెంకా ప్రవర్తనలో మార్పును చూసిన అభిమానులు ఒకింత షాక్ అవుతున్నారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై దారుణ ఓటమి అనంతరం రాహుల్‌ను గొయెంకా మైదానంలోనే కడిగిపారేశాడు. రాహుల్ వైపు చేయి చూపస్తూ దుర్భాషలాడిన వీడియో క్షణాల్లో వైరల్ అయింది. దాంతో, మాజీ క్రికెటర్ల నుంచి అభిమానుల వరకూ అందరూ గొయెంకా తీరును తీవ్రంగా విమర్శించారు. ఊహించని పరిణామంతో షాక్ తిన్న గొయెంకా ఆ వివాదానికి తెర దించాడు. తాజాగా అతడు ఢిల్లీలోని తన స్వగృహంలో రాహుల్‌కు పార్టీ ఇచ్చాడు. ఆ సందర్భంగా' హైదరాబాద్‌లో అన్నమాటలు మనసులో పెట్టుకోవద్ద'ని చెప్తూ.. ఆప్యాయంగా హత్తుకున్నాడు. ఆ ఫొటోలు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి.

# టీమిండియా హెడ్ కోచ్ పదవికి బీసీసీఐ దరఖాస్తుల ఆహ్వానం




టీమిండియా పురుషుల క్రికెట్ జట్టుకు హెడ్ కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అని బీసీసీఐ సోమవారం ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం ప్రధాన కోచ్ బాధ్యతలను రాహుల్ ద్రావిడ్ నిర్వర్తిస్తున్నాడు. అయితే జూన్ చివరి నాటికి అతని పదవీకాలం ముగియనున్నది. అమెరికాలో జరిగే టీ20 వరల్డ్‌కప్ అతనికి చివరి టోర్నీ కానున్నది. అయితే హెడ్ కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకునేందుకు మే 27 చివరి తేదీ. మీడియా ప్రకటనలో బీసీసీఐ ఈ విషయాన్ని తెలిపింది.

సెలక్షన్ ప్రక్రియలో అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలించనున్నామని, ఆ తర్వాత వ్యక్తిగత ఇంటర్వ్యూలు ఉంటాయని, అభ్యర్థులను షార్ట్‌లిస్టు చేస్తామని ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఎంపికైన హెడ్ కోచ్ జూలై ఒకటో తేదీ నుంచి బాధ్యతలను చేపడుతాడు.

2027, డిసెంబర్ 31వ తేదీ వరకు కొత్త కోచ్ తన బాధ్యతలను నిర్వర్తించనున్నాడు. హెడ్ కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలను కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అభ్యర్థి వయసు 60 ఏళ్ల లోపు ఉండాలి. కనీసం అతను 30 టెస్టు మ్యాచ్‌లు, 50 వన్డేలు ఆడి ఉండాలి. టెస్టు మ్యాచ్‌లు ఆడే జట్టుకు కనీసం రెండేళ్లు పూర్తి స్థాయి సభ్యుడిగా ఉండి ఉండాలి. ఒకవేళ రాహుల్ ద్రావిడ్ మళ్లీ కోచ్ పదవిలో కొనసాగాలనుకుంటే, ఆయన కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని బీసీసీఐ కార్యదర్శి జే షా తెలిపారు. లాంగ్ టర్మ్ కోచ్ కోసం ఎదురుచూస్తున్నామని, కనీసం మూడేళ్లు కోచింగ్ బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుందని ఇటీవల షా వెల్లడించారు.

జూలైలో శ్రీలంకతో జరిగే టెస్టు సిరీస్‌తో కొత్త కోచ్ బాధ్యతలు మొదలవుతాయి. ఆ తర్వాత స్వదేశంలో బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌తో సిరీస్‌లు ఉంటాయి. ఇక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా వెళ్తారు. 2025లో పాకిస్థాన్‌లో చాంపియన్స్ ట్రోఫీ ఉంటుంది. ఆ తర్వాత ఏడాది ఇండియా, శ్రీలంక దేశాలు టీ20 వరల్డ్‌కప్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. 2027లో సౌతాఫ్రికాలో జరగనున్న వన్డే వరల్డ్‌కప్‌కు కూడా కొత్త కోచే ఉంటాడు. కోహ్లీ, రోహిత్ కెరీర్‌లు దగ్గరపడుతున్న నేపథ్యంలో.. కొత్త కోచ్ ఆ ఇద్దర్ని స్థానాలను ఫిక్స్ చేయాల్సిన బాధ్యతలను తీసుకోవాల్సి ఉంటుంది.

# ఇంపాక్ట్ ప్లేయర్‌పై చర్చ.. రవిశాస్త్రి, అశ్విన్ మద్దతు




ప్రస్తుతం ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ ఓ చర్చనీయాంశమైంది. ఆ రూల్‌పై విమర్శలు వస్తున్నాయి. కానీ కొందరు సీనియర్లు మాత్రం ఆ రూల్‌ను సమర్థిస్తున్నారు. మాజీ కోచ్ రవిశాస్త్రి, స్పిన్నర్ అశ్విన్ మాత్రం ఆ రూల్‌ను సమర్థించారు. ఇంపాక్ట్ ప్లేయర్లు ఉండడం వల్ల మ్యాచ్‌లను చాలా క్లోజ్‌గా ఫినిష్ చేయవచ్చు అన్న అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు. నిజానికి గత సీజన్‌లోనే ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను ప్రవేశపెట్టారు. కానీ ఈ ఎడిషన్‌లో దీన్ని ఎక్కువగా వాడుతున్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వల్ల ఆల్‌రౌండర్ల పాత్ర తగ్గిపోతుందని కొందరు నిపుణులు తెలిపారు.

ఎప్పుడైనా కొత్త రూల్స్ వస్తే, ఆ రూల్స్‌ను వ్యతిరేకించే వ్యక్తులు ఉంటారని శాస్త్రి పేర్కొన్నారు. కానీ 200, 190 స్కోర్లను కూడా ఛేజ్ చేస్తున్న వైనం చూస్తుంటే, అప్పుడు ఇంపాక్ట్ ప్లేయర్ల రూల్‌పై పునరాలోచిస్తారని శాస్త్రి తెలిపారు. కాలంతో పాటు గేమ్‌లో మార్పులు ఉంటాయని శాస్త్రి తెలిపారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ మంచిదే అని, ఇతర క్రీడల్లోనూ మార్పులు జరుగుతున్నాయని, ఈ రూల్ వల్ల మ్యాచులు చాలా టైట్‌గా ఫినిష్ అవుతున్నట్లు శాస్త్రి తెలిపారు.

అశ్వినికి చెందిన యూట్యూబ్ ఛానల్‌తో మాట్లాడుతూ ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ పర్మనెంట్ కాదు అని, దాన్ని ప్రయోగాత్మంగా మాత్రమే వాడుతున్నట్లు బీసీసీఐ కార్యదర్శి జేషా తెలిపారు. ఆ రూల్ వల్ల ఇద్దరు భారతీయ క్రికెటర్లకు ఒకే మ్యాచ్‌లో ఆడే ఛాన్సు వస్తుందని ఆయన అన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను రోహిత్ శర్మ, అక్షర్ పటేల్, ముఖేశ్ కుమార్‌లు వ్యతిరేకించారు. ఆ రూల్‌పై వాళ్లు నిరుత్సాహాన్ని ప్రదర్శించారు.

ఆ రూల్ ఆల్ రౌండర్ల ఎదుగుదలను దెబ్బతీస్తుందని, ఎందుకంటే క్రికెట్ 11 మంది ఆటగాళ్లతో ఆడుతారని, 12 మందితో కాదు అని ఇటీవల రోహిత్ తెలిపాడు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌కు తానేమీ అభిమానిని కాదు అని, ఆటలో మజా రావడం కోసం పెద్ద మార్పును చేయడం సరికాదు అని రోహిత్ పేర్కొన్నాడు.

# శాంటోకు సారథ్యం.. మాజీ కెప్టెన్‌కు ఆఖరి చాన్స్



టీ20 వరల్డ్ కప్ టోర్నీకి కౌంట్‌డౌన్ మొదలవ్వడంతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తుది స్క్వాడ్‌ను ప్రకటించింది. నజ్మల్ హుసేన్ శాంటో కెప్టెన్‌గా, సీనియర్ పేసర్ తస్కిన్ అహ్మద్ వైస్ కెప్టెన్‌గా.. 15 మందితో కూడిన బృందాన్ని మంగళవారం బంగ్లా క్రికెట్ వెల్లడించింది.

మోగా టోర్నీని సీరియస్‌గా తీసుకున్న సెలెక్టర్లు బలమైన బృందాన్ని ఎంపిక చేశారు. కొన్నాళ్లుగా పొట్టి క్రికెట్ జట్టుకు దూరమైన సీనియర్ ఆటగాడు మహ్మదుల్లాకు సెలెక్టర్లు తుది స్క్వాడ్‌లో చోటు కల్పించారు. ఇక అండర్ వరల్డ్ కప్‌లో అదరగొట్టిన తౌహిద్ హృదయ్ టీ20 వరల్డ్ కప్ బెర్తు దక్కించుకున్నాడు. బంగ్లా స్క్వాడ్‌లో ఉన్న సీనియర్ ఆల్‌రౌండర్ షకిబుల్ హసన్ కు బహుశా ఇదే చివరి టీ20 వరల్డ్ కప్ కావొచ్చు.




అంతర్జాతీయ క్రికెట్‌లో సంచలనాలకు చిరునామాగా మారిన బంగ్లాదేశ్ ఈసారి సీనియర్లు, జూనియర్ల కాంబినేషన్‌తో పటిష్ఠంగా కనిపిస్తోంది. నిరుడు వన్డే వరల్డ్ కప్, ఆసియాకప్ వైఫల్యం తర్వాత బంగ్లాదేశ్ టెస్టు, వన్డే, టీ20ల్లో అదరగొట్టింది. అదే ఉత్సాహంతో వెస్టిండీస్, అమెరికా గడ్డపై కూడా చెలరేగాలని శాంటో బృందం పట్టుదలతో ఉంది. ఈ మెగా టోర్నీలో బంగ్లాదేశ్ జూన్ 8న తొలి పోరులోశ్రీలంకతో తలపడనుంది.

బంగ్లాదేశ్ స్క్వాడ్ : నజ్మల్ హుసేన్ శాంటో(కెప్టెన్), తస్కిన్ అహ్మద్(వైస్ కెప్టెన్), లిట్టన్ దాస్, సౌమ్యా సర్కార్, తంజిద్ హసన్ తమీమ్, షకిబ్ అల్ హసన్, తౌహిద్ హృదయ్, మహ్మదుల్లా రియాద్, జకేర్ అలీ అనిక్, తన్వీర్ ఇస్లాం, షక్ మహెది హసన్, రిషద్ హొసేన్, ముస్తాఫిజర్ రెహ్మన్, షోరిఫుల్ ఇస్లాం, తంజీం హసన్ షకీబ్.




# దసరా బరిలో రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్'?



రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న పొలిటికల్ యాక్షన్ డ్రామా 'గేమ్ ఛేంజర్'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. ప్రస్తుతం తుదిదశ చిత్రీకరణలో ఉంది. ఈ సినిమాను అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారని తెలిసింది. అయితే అదే తేదీకి ఎన్టీఆర్ 'దేవర' విడుదల కానుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం 'దేవర' చిత్రాన్ని ఇంకాస్త ముందుగానే రిలీజ్ చేయబోతున్నారని సమాచారం. సెప్టెంబర్ చివరి వారంలో 'దేవర' విడుదల ఉంటుందని చెబుతున్నారు. అయితే ఇవన్నీ కేవలం ఊహాగానాలేనని, మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వస్తేనే రిలీజ్ డేట్స్‌పై స్పష్టత వస్తుందని అంటున్నారు. సమకాలీన రాజకీయాంశాలతో దర్శకుడు శంకర్ 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కియారా అద్వాణీ, అంజలి, సముద్రఖని, ఎస్.జె.సూర్య, శ్రీకాంత్, సునీల్, నవీన్‌చంద్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఎస్.తిరుణావుక్కరసు, సంగీతం: తమన్, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, నిర్మాతలు: దిల్‌రాజు-శిరీష్, దర్శకత్వం: శంకర్.

# కేన్స్ వేదికపై 'కన్నప్ప' టీజర్



శ్రీకాళహస్తి స్థలపురాణం ఆధారంగా మంచు విష్ణు రూపొందిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ఆయన టైటిల్ రోల్‌ని పోషిస్తున్న ఈ సినిమాలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, అక్షయ్‌కుమార్, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడు. ఈ సినిమా టీజర్‌ను ఈ నెల 20న కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆవిష్కరించబోతున్నారు.

ఈ విషయాన్ని మంచు విష్ణు తన సోషల్‌మీడియా ఖాతాల ద్వారా తెలియజేశారు. ప్రపంచ ప్రేక్షకులు మెచ్చేలా మేము ఎంతో ఇష్టంగా తీసిన 'కన్నప్ప' టీజర్‌ను కేన్స్ వంటి ప్రతిష్టాత్మక వేదికపై ఆవిష్కరించబోవడం ఆనందంగా ఉంది. మన భారతీయ చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా అన్ని భాషల ప్రేక్షకులకు తెలియజేయడమే మా లక్ష్యం' అని మంచు విష్ణు పేర్కొన్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఈ సినిమా తెరకెక్కుతున్నది.




# బాలీవుడ్‌లో బంపరాఫర్

మలయాళీ భామ కీర్తి సురేష్‌కు గత ఏడాది బాగా కలిసొచ్చింది. తెలుగులో దసరా, భోళాశంకర్ విజయాలు ఆమె కెరీర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ప్రస్తుతం ఈ భామ తమిళంలో మూడు సినిమాలతో బిజీగా ఉంది. మరోవైపు ఈ ఏడాది 'బేబీ జాన్' చిత్రంతో హిందీ చిత్రసీమలో అరంగేట్రం చేస్తున్నది కీర్తి సురేష్. వరుణ్‌ధావన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ జరపుకుంటున్నది. తాజా సమాచారం ప్రకారం కీర్తి సురేష్ హిందీలో బంపరాఫర్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. అక్షయ్‌కుమార్ హీరోగా ప్రియదర్శన్ దర్శకత్వంలో ఓ సినిమాకు సన్నాహాలు జరుగుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్‌కు బాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంది. యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఇందులో కీర్తి సురేష్‌ను కథానాయికగా ఖరారు చేయబోతున్నారని తెలిసింది. హీరోయిన్ పాత్ర కోసం అలియాభట్, కియారా అద్వాణీ పేర్లను పరిశీలించిన చిత్ర బృందం చివరకు కీర్తి సురేష్‌ను కన్‌ఫర్మ్ చేసిందని తెలుస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్‌లో ఆమె కెరీర్ మరింతగా ఊపందుకుంటుందని అభిమానులు భావిస్తున్నారు.



# తారా దిగి వచ్చిందా..?

## రష్మిక మందన్నా ట్రావెల్ మ్యాగజైన్ ఫొటోషూట్ వైరల్

ఛలో, గీతగోవిందం సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది కన్నడ సోయగం రష్మిక మందన్నా ఈ నేషనల్ క్రష్ సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్ పెట్టిందంటే చాలు కామెంట్స్, లైక్స్ వర్షంలా కురుస్తుంటాయి. ఈ భామ తాజాగా ట్రావెల్ మ్యాగజైన్ కోసం ఫొటోషూట్‌లో పాల్గొన్నది. మీగన్ కాన్సెస్సియో డిజైన్ చేసిన కాస్ట్యూమ్స్‌లో హొయలు పోయింది. ఆస్ట్రేలియా ప్రకృతి సోయగాల నడుమ పసుపు బ్రాలెట్స్‌లో పర్‌ఫెక్ట్ సమ్మర్ ఔట్‌ఫిట్‌లో దివి నుండి తారక దిగి వచ్చిందా..? అన్నట్టుగా కనిపిస్తూ నెట్టింట సెగలు రేపుతోంది. ట్రావెల్ మ్యాగజైన్ ఫొటోషూట్ స్టిల్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఈ భామ బాలీవుడ్ స్టార్ హీరో రణ్ బీర్ కపూర్‌తో కలిసి నటించిన యానిమల్ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. రష్మిక ఇప్పటికే ఇదే మ్యాగజైన్ కోసం అనైటా ష్రాఫ్ డిజైనింగ్ బ్లాక్ బికినీ వేర్‌లో బీచ్‌లో హాట్ హాట్ ఫోజులిచ్చిందని తెలిసిందే. రష్మిక తన టీంతో కలిసి అబుదాబిలోని సెయింట్ రెజిస్ సాడియత్ ఐలాండ్ బీచ్‌కు వెళ్లగా.. ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. రష్మిక ప్రస్తుతం అల్లు అర్జున్-సుకుమార్ కాంబినేషన్‌లో పుష్పకు కొనసాగింపుగా వస్తున్న పుష్ప..ది రూల్ సినిమాలో నటిస్తోంది. దీంతోపాటు రాహుల్ రవీంద్రన్ డైరెక్ట్ చేస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ చిత్రంలో నటిస్తోంది.

ఇటీవలే మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబినేషన్‌లో రాబోతున్న సికిందర్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఓ అప్‌డేట్ కూడా వచ్చింది.



# రామ్ డబుల్ ఇస్మార్ట్ టీజర్ లోడింగ్ షురూ

టాలీవుడ్ మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమా డబుల్ ఇస్మార్ట్ పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని టైటిల్ రోల్ పోషిస్తున్నాడు. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డబుల్ ఇస్మార్ట్ టీజర్ మే 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ టీజర్ లోడింగ్.. డబుల్ ఎక్స్ మ్యాడ్‌నెస్ డోస్ 85 సెకన్లపాటు ఉండబోతుందని తెలియజేస్తూ కొత్త లుక్ షేర్ చేశారు. రామ్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని, భుజంపై గన్ పెట్టుకొని ధమ్‌కీ ఇస్తున్నట్టుగా ఉన్న లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ మరోసారి అదిరిపోయే బీజీఎంను రెడీ చేసినట్టు ఇప్పటివరకు వచ్చిన పోస్టర్లు చెప్పకనే చెబుతున్నాయి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుండగా.. తేదీపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. ఈ సారి డబుల్ ఇంపాక్ట్.. అంటూ పూరీ టీం ఇప్పటికే శక్తిమంతమైన త్రిశూలంతో డిజైన్ చేసిన పోస్టర్ షేర్ చేసి సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకుంది. ఈ చిత్రం నుంచి ఇప్పటికే షేర్ చేసిన రామ్ డబుల్ ఇస్మార్ట్ లుక్స్‌కు ఇంప్రెస్ అవుతున్నారు ఫ్యాన్స్.

# విక్రమ్ తంగలాన్ రిలీజ్ టైం ఫిక్సయినట్టే



కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తోన్న హిస్టారికల్ డ్రామా తంగలాన్ పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన తంగలాన్ గ్లింప్స్‌తోపాటు ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీలో మలబార్ సోయగం మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుందని అప్‌డేట్ వచ్చిందని తెలిసిందే. తాజాగా దీనిపై మరో వార్త వచ్చేసింది. తంగలాన్ జూన్ 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుండటం దాదాపు ఫైనల్ అయినట్టేనని దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి స్పెషల్ వీడియోను షేర్ చేయగా.. విక్రమ్ తంగలాన్‌లో తన పాత్రకు న్యాయం చేసేందుకు ఎంత ప్రాణం పెట్టి రిస్క్ చేశాడో తెలిసిపోతుంది. ఈ వీడియో చూసిన మూవీ లవర్స్ విక్రమ్ డెడికేషన్‌కు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఈ మూవీని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కిస్తుండగా.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తంగలాన్ నుంచి ఇప్పటికే మాళవికా మోహనన్ లుక్ విడుదల చేయగా.. డీగ్లామరైజ్‌డ్‌గా కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.




D Pac solutions MUMBAI

# మునిగేదెవరు? తేలేదెవరు!?

## ఓటరు చైతన్యం ముందు పార్టీల మైండ్ బ్లాక్ అయ్యిందా!

- ఊహలు...గుసగుసలు!
- కాంగ్రెస్ కదం తొక్కిందా?
- గులాబీ వనం విరగబూసిందా?
- కమలం వికసించిందా?
- ఎవరి అంచనాలు వారివి!
- ఎవరి లెక్కలు తేలిపోయేవి!
- పైకి వినిపిస్తున్నదొకటి!
- జరిగింది మరొకటి!
- ఓటరు సైలెంట్
- కలవరపెడుతున్న క్రాస్ ఓటింగ్.
- పల్లె జనం తీరులోనే మెలిక.
- పట్నం గుట్టు పైకి కనపడక.
- ఎవరికీ అందని జనం నాడీ.
- జాతీయ రాజకీయాలలో పెరుగుతున్న వేడి.
- భావోద్వేగాలు జాతీయమా! ప్రాంతీయమా!!
- కాంగ్రెస్ కలలు నెరవేరేనా!
- కలమం ఆశలు ఫలించేనా!
- కేసిఆర్ బస్సు యాత్ర బుసలు కొట్టిందా!
- ఆరు గ్యారెంటీలు ఎవరికి ఉరితాళ్లు!
- కాంగ్రెస్‌కు ఎంత మేలు!
- రేవంత్ రెఫరెండం రేటింగ్‌లో వుందా!
- కారు షెడ్డులోనే వుందా! బైటకు వచ్చిందా!
- కమలానికి మిగిలేది కలవరమేనా!

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎవరు మునుగుతారు? ఎవరు తేలుతారన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. సహజంగా ప్రజల మూడ్ ఎప్పుడైనా తెలుస్తుంది. కాని ఈసారి అలాంటి పరిస్ధితి ఎక్కడా కనిపించలేదు. ఇది ప్రభుత్వానికి అనుకూలంగా వుందా? లేక బిఆర్‌ఎస్‌కు మేలు చేస్తుందా? ఇప్పటి వరకు మద్దతు దొరకని బిజేపికి కాలం కలిసొస్తుందా? అన్నది అంతు చిక్కడం లేదు. కాని ఎవరి ఊహల లెక్కలు వారికున్నాయి. ఎవరి అంచనాలు వారికున్నాయి. ఎవరు చెబుతున్న లెక్కలు వారికి కొంత నిజమనే అనిపిస్తున్నాయి. రాజకీయాలన్న తర్వాత లాజిక్‌లే ఎక్కువ. అందుకే అందరూ వాటినే నమ్ముతారు. నిజాలు అసలు నమ్మరు. నిజాలను జీర్ణించుకోలేరు. ప్రజల తీర్పు నిక్షిప్తమై వుంది. కాని జూన్ 4 వరకు ఈ ఉత్కంఠ కొనసాగుతూనే వుంటుంది. నిత్యం చర్చ జరుగుతూనే వుంటుంది. తినబోతూ రుచెందుకు అన్న సామెత ఇక్కడ పనికి రాదు. ఎందుకంటే వండడానికి, తినడానికి చాలా సమయం వుంది. సహజంగా ఎన్నికలు పూర్తయిన వారం రోజుల తర్వాత ఫలితాలంటేనే నాయకులకు నరాలు తెగే ఉత్కంఠ అనుభవిస్తారు. ప్రచారానికి పది నెలలైనా తీసుకుంటారు. కాని పోలింగ్ జరిగిన తర్వాత రెండు రోజులు కూడ ఆగలేరు. ఎందుకంటే అంత కష్టపడి రోజుల తరబడి ప్రచారం చేసి, ఖర్చు చేసి గెలవకపోతే రాజకీయంగా ఎక్కడ వెనకబడిపోతామో? అన్న బాధ ఫలితాలు వచ్చేదాకా బాధిస్తుంది. కాని ఒక్కసారి రిజల్టు వచ్చాక ఓడిన వారికి బాద ఆ క్షణంలోనే పోతుంది. కాకపోతే ఖర్చయిందని కొంత కాలం బాధ వుంటుంది. అప్పటికన్నా, ఫలితాలు వచ్చే ఈ సంది సమయంలోనే నాయకులు పడే మనోవేధన అంతా ఇంతా కాదు. నిద్రలేని రాత్రులు గడుపుతారు. అందులోనూ ఈ కాలంమంతా బూత్ స్ధాయి నుంచి మొత్తం నియోకజవర్గంలో ఏం జరిగింది. ప్రజలు ఎటు వైపు మొగ్గారు. ఎవరిని ఆదరించారు. తాను ఎంత మద్దతు లభించింది అనే విషయాలను కార్యకర్త స్ధాయి నుంచి వివరాలు సేకరణలో పడతారు. ఓటు ఓటును లెక్కగడుతుంటారు. ఇదే అందరూ చేస్తారు. వాటిపై కూడా సరైన నమ్మకం వుండదు. అయినా నిత్యం దానిపై సమీక్ష లేకుండా వుండరు. ఆఖరుకు గెలిచిన వారు వేసుకునే లెక్కలు వేరుగా వుండొచ్చు. ఓడిన వారి అంచనాలు తలకిందులు కావొచ్చు. ఇలాంటి సమయంలో కొంత మంది నాయకులు టూర్లు పెట్టుకుంటారు. ఉన్నదంతా ఊడ్చిపెట్టుకున్న వాళ్లు మాత్రం ఇల్లు కదలకుండా లెక్కలేసుకుంటారు. ఇక మీడియా, సెఫాలజిస్టులు, సీనియర్ జర్నలిస్టులు, మేధావి వర్గం ఎవరికి తోచింది వారు చెబుతుంటారు. అంటే వాళ్లు కూడా ఫలితాలు వచ్చేదాకా అదే పనిలో వుంటారు. వారికి తెలిసిన సమాచారం చేరవేసుందకు ఆసక్తి చూపుతుంటారు. నాయకులను కూడా సంప్రదిస్తుంటారు. వారి లెక్కలు, నాయకుల లెక్కలు కలుస్తున్నాయా? అంచనా వేసుకుంటారు. ఎన్నికల ఫలితాలు వచ్చేదాకా ఓట్లు వేసిన సమాన్య ప్రజలు కూడా ఇదే చర్చించుకుంటూ కాలం గడపడం అన్నదే ప్రజాస్వామ్య గొప్పదనమని చెప్పొచ్చు. సీక్రెట్ ఓటింగ్ అంటేనే ఉత్కంఠ...ఓట్లు వేసిన వారు కూడా ఎన్నికల ముందు ఏం జరుగుతుందో అని ఆసక్తిని కనబర్చుతారు...ఓటేసి వచ్చిన తర్వాత ఫలితాల సమయానికి మధ్యలో కూడా అదే మాటలు చెబుతుంటారు. అందుకే ఓటంటే అందరికీ ఆసక్తే...

### ఇక మేధావి వర్గాలు, మీడియా వర్గాలు వేస్తున్న అంచాలు కూడా ఎప్పుడూ వన్ సైడే వుంటాయి.

ప్రీపోల్స్, ఎగ్జిట్ పోల్స్ ఎవరూ కరక్టుగా చెప్పడం అన్నది కొన్ని సార్లు మాత్రమే జరుగుతుంది. సహజంగా ప్రజల నాడి ఎన్నికలకు ఏడాది ముందే తెలిసిపోతుంది. దానిని పట్టుకొనే సర్వే సంస్ధల లెక్కలు ఆధారపడి వుంటాయి. ఆ ఏడాది కాలంలో ప్రజల్లో వచ్చే మార్పును అంచనా వేసుకొని చెప్పడం జరుగుతుంది. కాని తెలంగాణలో కొన్ని ప్రత్యేక ప్రరిస్ధితులున్నాయి. సహజంగా అయితే శాసన సభ ఎన్నికలు జరిగి సరిగ్గా ఆరు నెలలౌతోంది. అంటే రాష్ట్రంలో వున్న అధికార పార్టీకి ఎంతో కొంత అనుకూలమైన పరిస్ధితులుంటాయి. కాని ఆ పరిస్ధితి వుండాలన్న రూలేమీ లేదని చాల మంది చెబతున్న మాట. ఎందుకంటే 2018 ముందస్తు ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ ఓడిపోతుందని పెద్దఎత్తున సర్వేలు చెప్పాయి. ఏ ఒక్క సర్వే కూడా బిఆర్‌ఎస్ గెలుస్తుందని చెప్పలేదు. కాని బిఆర్‌ఎస్ ఊహించని మెజార్టీతో అనూహ్య విజయం సాధించింది. అందరి అంచానాలు తారు మారు చేసింది. అయితే పార్లమెంటు ఎన్నికల్లో కూడా అదే ఊపు కొనసాగుతుందని బిఆర్‌ఎస్ అతి విశ్వాసానికి వెళ్లింది. బొక్క బోర్లా పడింది. సారు..కారు..పదహారు అంటూ నినాదం ఎత్తుకున్నది. బిఆర్‌ఎస్ చెప్పిన పదహారును నిలువునా కోసి, ఎనమది సీట్లిచ్చారు. కాంగ్రెస్‌కు మూడు సీట్లిచ్చారు. బిజేపికి నాలుగు సీట్లిచ్చారు. ఆరు నెలల క్రితం ప్రతిపక్షాలతో పనే లేదన్నట్లు తీర్పిచ్చిన తెలంగాణ ప్రజలు, పార్లమెంటు ఎన్నికల్లో కారుకు పక్కన పెట్టారు. బిఆర్‌ఎస్ ఇచ్చిన నినాదాన్ని అబద్దం చేశారు. కారుకంత సీన్ లేదని తేల్చి సగానికి పరిమితం చేశారు. మరి ఇప్పుడు ఎలా వుంటుందనేదానిపై విపరీతమైన ఉత్కంఠ నెలకొన్నది. ఎందుకంటే తెలంగాణ ప్రజలు తీర్పు ఎప్పుడూ విలక్షణంగానే వుంటుంది. ఎవరూ ఊహించని విధంగానే వుంటుంది. ఇప్పుడు ఎలా వుంటుందన్నదానిపై నరాలు తెగేలా వున్నాయి.

### తెలంగానలో ఈ శాసన సభ ఎన్నికల్లో మార్పు కోరుకున్నారు. కారును వద్దనుకున్నారు.

ఒక్క ఛాన్స్ ప్లీజ్ అన్న కాంగ్రెస్‌ను ఆదరించారు. గెలిపించారు. మెజారీటీ సీట్లిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశలు నెరవేర్చారు. మరి ప్రజలకు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హమీలు నెవవేర్చాడా? లేదా? అన్న దానిపైనే ఎన్నికలు జరిగాయి. ఈ పార్లమెంటు ఎన్నికలు తన ప్రభుత్వానికి రెఫరెండమే అని సిఎం. రేవంత్‌రెడ్డి కూడా ప్రకటించారు. అంటే తన పాలనపై తనకు పూర్తి విశ్వాసం వుంది. ప్రతి పక్షాలు అనేకం ప్రచారం చేస్తాయి. అవన్నీ నిజం కాకపోవచ్చు. ప్రజల్లో ప్రభుత్వం మీద ఎలాంటి అభిప్రాయం వుందనేది ప్రతిపక్షాలు చెప్పే మాటల్లోనే పూర్తి స్ధాయిలో ప్రతిబించాల్సిన అవసరం లేదు. అయితే ఈ ఎన్నికల్లో తొలుత కాంగ్రెస్ 14 సీట్లు గెల్చుకుంటామని చెప్పింది. తర్వాత 12 సీట్లు వచ్చే అవకాశం వుందన్నారు. తీరా ఎన్నికలు దగ్గరపడిన తర్వాత మెజార్టీ సీట్లు మావే అన్నారు. గత శాసన ఎన్నికల ముందు తెలంగాణలో ఎంతో దూకుడు మీద వున్న బిజేపి ఒక దశలో అధికారంలోకి వస్తుందనుకున్నారు. కాని మారిన రాజకీయ పరిస్ధితులు ఆ పార్టీని అధికారానికి దూరం చేశాయి. కాని గతంలో ఎప్పుడూ లేని విధంగా 8 అసెంబ్లీ సీట్లు గెల్చుకున్నది. అయితే ఆ ఊపు ఈ పార్లమెంటు ఎన్నికల్లో కూడా కనపడిందా? అన్న సందేహం కూడా వ్యక్తమౌతోంది. ఎందుకంటే పార్లమెంటు ఎన్నికలు జాతీయ స్ధాయి రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని జరుగుతుంటాయి. ప్రజలు కూడా అదే కోణంలో ఆలోచిస్తారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మరునాటి నుంచే కొన్ని విపత్కరమైన పరిస్ధితులు ఎదుర్కొంటోంది. ఇక ఆరు గ్యారెంటీలు అమలౌతున్నాయని కాంగ్రెస్ చెబుతోంది. రాహుల్ గాంధీ నోట కూడా ఈ విషయం చెప్పించారు. అయితే మహిళలకు రూ.2500 కూడా ఇస్తున్నట్లు చేసిన ప్రచారం కాంగ్రెస్‌కు మైనస్ అయ్యే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే రైతుబంధు పడలేదని ప్రతిపక్షాలు ఎంత ప్రచారం చేసినా, ఆఖరు వరకు దాని గురించి చర్చ పక్కకు వెళ్లిపోయింది. రుణ మాఫీ విషయంలోనూ ప్రతిపక్షాలు చేస్తున్నంత హడావుడి రైతుల్లో లేదు. ఎందుకంటే కేసిఆర్ రుణమాఫీ పదేళ్లు గడిపాడు. కాని రేవంత్ రెడ్డి సర్కారు అధికారంలోకి వచ్చి ఆరు నెలలే అవుతుంది. ఆ ప్రభుత్వాన్ని ఊపిరి కూడా తీసుకోనివ్వకుండా ప్రతిపక్షాలు చేయడాన్ని ప్రజలు కూడా పెద్దగా ఆహ్వానించినట్లు లేదు. అందుకే పార్లమెంటు ఎన్నికల పోలింగ్ మొత్తం గుంభనంగా జరిగింది.

### ఎన్నికలు జరిగి ఐదు నెలలు గడిచినా ప్రజల్లోకి రాని కేసిఆర్ ఒక్కసారిగా జనం మధ్యకు వచ్చారు.

పదహారు రోజుల పాటు బస్సుయాత్ర చేశారు. ప్రజల నాడిని తెలుసుకున్నానన్నారు. ప్రజా సమస్యలు విన్నానని చెప్పారు. ఇక్కడ కొన్ని నిజాలు ప్రజలకు కూడా కనిపించాయి. కేసిఆర్ బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నది నిజం. ఆ యాత్రకు ప్రజలను తరలించారా? స్వచ్ఛంధంగా వచ్చారా? అన్నది అప్రస్తుతం. కాని కేసిఆర్ బస్సు యాత్ర ఎక్కడా తుస్సు మన్న వార్త రాలేదు. రోజు రోజుకూ కేసిఆర్ బస్సు యాత్రకు ప్రజలు తండోపతండాలు తరలివచ్చారు. ఆయా సభల్లో కేసిఆర్ వేసిన ప్రశ్నలకు ప్రజలు సమాధానం చెప్పారు. రైతు బంధుపై కేసిఆర్ వేసిన పంచ్‌లకు ప్రజలు కేరింతలు కొట్టారు. ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే చప్పట్లు కొట్టారు. ఒక రకంగా చెప్పాలంటే కేసిఆర్‌ను చూసిన ఆనందంలో ఆయనకు జేజేలు పలికిన తీరు నూభూతో నభిష్యతీ అన్నట్లుగా సాగింది. ఎక్కడికక్కడ జనం కేసిఆర్‌ను కదలనీయకుండా, ఆయనకు జేజేలు పలికారు. ఏ నియోజకవర్గానికి వెళ్లినా ఇకసేస్తే రాలనంత జనం వచ్చారు. మరి ఆ వచ్చిన వారంతా ఓట్లు వేయలేదా? కేసిఆర్ కొత్తగా వచ్చిన నాయకుడు కాదు. సినిమా హీరో అసలే కాదు. అయినా జనం ఎందుకు తండోపతండాలుగా వచ్చినట్లు. ఆరు నెలల క్రితం ఓడించిన ప్రజలు ఇప్పుడు కేసిఆర్‌ను చూడడానికి ఎందుకు విరగబడ్డారు. ఎన్నికలకు మూడు నెలలకు ముందు నిజానికి బిఆర్‌ఎస్ పోటీలో వుండదనే అన్నారు. కారు పని అయిపోయిందనే అన్నారు. కాని నాలుగో నెల నుంచి ప్రజలు కాంగ్రెస్‌ను తిడుతున్నారు. కేసిఆర్‌ను జ్ఞాపకం చేసుకుంటున్నారన్నవార్తలు మొదలయ్యాయి. కేసిఆర్ నల్లగొండ సభ పెద్దఎత్తున సక్సెస్ అయ్యింది. కరీంనగర్ సభ అంతకు మించి ఊపునిచ్చింది. కేసిఆర్ బస్సుయాత్రతో జనంలో కదలిక మొదలైంది. కాని మరి పోలింగ్ రోజున మాత్రం బిఆర్‌ఎస్ రేసులో లేదన్న వార్తలు వస్తున్నాయి. పది రోజుల క్రితం కూడా కారుకు ఊపొచ్చింది. బిఆర్‌ఎస్ రేసులోకి వచ్చింది. అన్న వార్తలు వినిపించాయి. కేసిఆర్ ఓ టివి. ఛానల్‌లో నాలుగు గంటల పాటు సుధీర్ఘమైన ఇంటర్వ్యూ ఇస్తే కొన్ని లక్షల మంది వీక్షించారు. దానిపై కూడా ప్రజల్లో పెద్దఎత్తున చర్చ జరిగింది. తర్వాత రోడ్‌షోల ప్రచారాలు, టివిలలో ప్రసారాలుపై ప్రజలు ఎంతో ఆసక్తిని కనబర్చారు. మరి పోలింగ్‌రోజున ఈ మౌత్ పబ్లిసిటీ ఎలా జరిగింది? ఎందుకు జరిగిందనేది అంతు చిక్కడం లేదు. ఎందుకంటే పదేళ్లపాటు బిఆర్‌ఎస్ అధికారంలో వుంది. ఉద్యమ నాయకుడిగా కేసిఆర్‌కు ప్రజల్లో స్ధానముంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బలమైన ప్రతిపక్ష పాత్రనే ప్రజలు కట్టబెట్టారు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో కారును ప్రజలు రేసులో లేకుండా చేశారంటూ వస్తున్న వార్తలను ప్రజలు కూడా నమ్మడం లేదు. ఏం జరిగిందనే దానిపై ఇప్పుడు ఎంత చర్చించుకున్నా, జూన్ 4 దాకా ఇవన్నీ ఊహాగానాలే.. గుసగుసలే..!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999